# కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి ధర్నా చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.

ఉద్రిక్తంగా మారిన భూపాలపల్లి జిల్లా కేంద్రం.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ... మాజీ ఎమ్మెల్యే గండ్ర.

సంవత్సర కాలంగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న రేవంత్ రెడ్డి.





భూపాలపల్లి డిసెంబర్20(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రం లోబి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పై ఏసీబీ పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలనీ, అవినీతి లెక్కున్నా పెట్టిన అక్రమ కేసులను ఖండిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్ లో ధర్నా చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు, టీబీజికేఏస్ నాయకులు,మహిళ నాయుకులు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయి నగరాల జాబితాలో చేర్చిన ఘనత కేటీఆర్ గారిది. ప్రైవేట్ సంస్థ ద్వారా ఫార్ములా ఈ కార్ రేసును నిర్వహించాలని చూశాం.కానీ అనివార్య కారణాల చేత ప్రైవేట్ సంస్థ ఈ కార్ రేసు నుండి తప్పుకుంటే,ఫార్ములా ఈ కార్ రేసు ఎక్కడ హైదరాబాద్ నుండి వెళ్ళిపోతుందనే ఉద్దేశ్యంతో హెచ్ఎండిఏ చట్టాల పరిధిలోనే ఫార్ములా ఈ కారు రేసుకి నిధులు కేటాయించడం జరిగింది.ఫార్ములా ఈ కార్ రేసు ద్వారా హైదరాబాద్ ఇమేజ్ అంతర్జాతీయ స్థాయికి పెరిగింది.తెలంగాణకు గ్రాండ్ ఇమేజ్ తో పాటు ఆర్థికపరంగా రూ.700 కోట్ల రూపాయలు లాభం వచ్చింది.రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారెంటీల గురించి ఎప్పుడూ ప్రశ్నించిన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నాడు తప్ప జనరంజకమైన పాలన చేయడం చేత కావడం లేదని ఎద్దేవా చేశారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి.

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.



భూపాలపల్లి డిసెంబర్20(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ సెషన్ లో భారత రాజ్యాంగం రాసినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా యావత్ భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ పరిమళ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది . . ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సోదల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్ మేకల మాట్లాడుతూ ప్రపంచ దేశాల కు దిక్సూచి లాగా రాజ్యాంగ రచన చేసి మన భారత దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర సామ్యవాద సెక్యులర్ దేశంగా భారతదేశ ఉండాలని రాజ్యాంగ రచన చేస్తే నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ పేరు పదేపదే అనడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని అదే దేవుని పేరు తెలిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తుందని దేశంలో మత చాందసవాదులు మనుధర్మ శాస్త్ర వాదులు మాట్లాడే మాటలు మాట్లాడి రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ ని అవమానించడం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్ షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించి నట్టేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిషా గారిని వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రజలు,ప్రజాస్వామిక వాదులు బిజెపి పార్టీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను ప్రతి ఒక్కరు ఖండించాలని ,భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజలను, మనువాదుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని వారు పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు తోచిలం శ్రీను, మండల కార్యదర్శి పెద్దిశేఖర్, కొవ్వూరి నలిన్ రాజు తదితరులు ఉన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలి .

## ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్.



భూపాలపల్లి డిసెంబర్20(వుదయం ప్రతినిధి): ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, నల్ల బ్యాడ్జ లతో నిరసన తెలియజేయడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ..అగ్రవర్ణాల ఆధిపత్యంలో ఉన్న ప్రతి పార్టీ, ప్రతి సంస్థ అంబేద్కర్ కి, రాజ్యాంగాన్నికి వ్యతిరేకులు అని అమిత్ షా మాటలతో నిర్ధారణ అయిపోయింది. రాజ్యాంగాన్నికి పెను ప్రమాదం మనువాద బీజేపీ పార్టీ. కావున ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. దేవుడి నామ స్మరణతో అమిత్ షా రాజీనామా చేసి స్వర్గాన్నికి వెళ్ళాలి అని వారు ఎద్దేవా చేశారు. అగ్ర కులాలు రాజకీయాల నుండి శాశ్వతంగా వైదొలిగితే భారత రాజ్యాంగం ద్వారా ధర్మ సమాజ్ పార్టీ భూమ్మీద స్వర్గాన్ని నిర్మిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు శీలాపాక నాగరాజ్,ఘనపూర్ మండల కన్వీనర్ కుర్రీ స్వామి నాథన్,కాటారం మండల అధ్యక్షుడు కొరాల్ల శ్యామ్,భూపాలపల్లి మండల కన్వీనర్ గుండ్ల ఓంకార్, మరియు వంగ మహేష్,మంతెన రవీందర్,నందు,సందీప్,రఘుపతి,దూడపాక చిరంజీవి తది తరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించొద్దు

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ, డిసెంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు వ్యహరించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం రోజున చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాన్స్ఫార్మ్ దొంగతానాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని. అలాగే పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఎ.ఎస్పీ మానాన్ భట్ ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ , సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ నవీన్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమా ఇండియా వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్, కస్టమ్ వెర్టికల్ సొల్యూషన్స్ ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబర్ 20, 2024: ఐఎఫ్ఎస్ఈసీ ఇండియా సెక్యూరిటీ ఎక్స్పో 2024లో 'ప్రమా ఇండియా' దేశీయంగా తయారు చేసిన వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్, కస్టమ్ వెర్టికల్ సొల్యూషన్లను ప్రదర్శించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీ సెక్యూరిటీ టెక్నాలజీస్ వంటి అత్యాధునిక ప్రొడక్ట్స్ ప్రమా స్టాల్లో కలవు. ఈ ఎక్స్పో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. ఈ ఎక్స్పోలో విస్తృత శ్రేణిలో కొత్తగా ప్రారంభిన వీడియో సెక్యూరిటీ కెమెరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రమా ఇండియా ప్రతినిధి మాట్లాడుతూ ఈ ఎక్స్పోలో స్వదేశీ వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్స్, సొల్యూషన్లను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. భారతదేశాన్ని వీడియో సెక్యూరిటీ ఉత్పత్తుల గ్లోబల్ మ్యాప్లో నిలపడం మా ప్రధాన లక్ష్యమన్నారు. ప్రమా స్వదేశీ బ్రాండ్ 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్'కు కట్టుబడి ఉందన్నారు. ముంబై సమీపంలోని స్వదేశీ తయారీ కేంద్రంలో అధిక నాణ్యత గల వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నామన్నారు. ఈ ఎక్స్పోలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెన్స్ సిరీస్ కెమెరాలు, రంగిన్ వ్యూ సిరీస్, ఏటీఎంఎస్ (అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సొల్యూషన్) సిరీస్ కెమెరా, డీవీఆర్లు, ఎన్వీఆర్లు, నెట్వర్క్ స్విచ్లు, కేబుల్స్ తదితర ఉన్నాయన్నారు. ఈ స్టాల్లో వివిధ రంగాలకు చెందిన వర్టికల్ సొల్యూషన్లను ప్రదర్శించామని తెలిపారు. వీటిలో ఎడ్యుకేషన్ స్కూల్ సర్వైలెన్స్ సొల్యూషన్, ట్రాన్స్పోర్టేషన్ అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సొల్యూషన్, హెూంల్యాండ్ సెక్యూరిటీ మొబైల్ ఎన్ఫోర్స్మెంట్ సొల్యూషన్, స్మార్ట్ సిటీస్, సేఫ్ సిటీస్ సిటీ సర్వైలెన్స్ సొల్యూషన్, ట్రాన్స్పోర్టేషన్-ట్రాన్స్పోర్టేషన్ సర్వైలెన్స్ సొల్యూషన్, రక్షణ రంగ సొల్యూషన్, రియల్ ఎస్టేట్-బిల్డింగ్ సెక్టార్ సొల్యూషన్, రిటైల్-రిటైల్ స్టోర్స్ సొల్యూషన్, టూరిజం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాల భద్రతా సొల్యూషన్, హాస్పిటల్ హెల్త్కేర్ సెక్టార్ సొల్యూషన్, బీఎఫ్ఎస్ఐ బ్యాంక్ సెక్టార్ సొల్యూషన్ తదితర ఉన్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వీడియో సర్వైలెన్స్ టెక్నాలజీల్లో చేర్చడంతో కొత్త మార్పులను తెస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియో కంటెంట్ అనలిటిక్స్ మరింత కచ్చితంగా ఉండేలా చేసిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లెర్నింగ్ టెక్నాలజీ సెక్యూరిటీ మార్కెట్లో ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. ఈ ఎక్స్పోలో నిర్వహించిన కాన్ఫరెన్స్లో ప్రమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ మిశ్రా 'స్మార్టర్, శక్తివంతమైన భారత్ కోసం స్వదేశీ భద్రతా టెక్ ఇన్నోవేషన్లు' అనే అంశంపై ప్రదర్శన ఇచ్చారు. 'ఏఐ/ఎంఎల్, జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ యుగంలో కార్పొరేట్ భద్రత' అనే అంశంపై ప్రమా ఇండియా జాతీయ స్థాయి ప్యానెల్ చర్చలో పాల్గొంది. చర్చలో ప్రమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ హిమాన్షు జైన్ నూతన ఆవిష్కరణలను పంచుకున్నారు. ఈ ఎక్స్పోలో ప్రమా ఇండియా స్టాల్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది, ముఖ్యంగా క్యూబ్ ఎల్ఈడీ డిస్ప్లే, థీమాటిక్ గ్రాఫిక్స్ కారణంగా వెర్టికల్ సొల్యూషన్లు, ప్రొడక్ట్ పోర్ట్ఫోలియో ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.

# సీఎం కప్ క్రీడోత్సవాల దగ్గర మెడికల్ క్యాంప్




వరంగల్, డిసెంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలతో డిస్ట్రిక్ట్ లెవెల్ సిఎం కప్ 2024 ఓ సిటీ వరంగల్ లో నిర్వహిస్తున్న సందర్భంగా వరంగల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపు ఈనెల 17 నుండి 21 వరకు నిర్వహింకానున్నట్లు వైద్య వర్గాలు తెలిపారు.

వివిధ రకాల క్రీడల పోటీలో పాల్గొంటున్న విద్యార్థినీ విద్యార్థులకు నిర్వాహక సిబ్బందికి ఎలాంటి అత్యవసర ఆరోగ్య సమస్యలు ఉన్న ఈ శిబిరంలో వైద్యం అందించడం జరుగుతుంది. నేడు శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ క్రాంతి, డాక్టర్ దివ్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశా కార్యకర్తలు స్వరూప, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీగా శ్రీకాంత్



రామకృష్ణాపూర్/ డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి వార్డు అసిస్టెంట్ల సమక్షంలో పిట్ సెక్రటరీగా పసుపునూరి శ్రీకాంత్ ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఫిట్ సెక్రటరీగా బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి నియమించడం జరిగింది.నియామక ఉత్తర్వులను ఏరియా ఆసుపత్రి అధికారికి యూనియన్ జనరల్ సెక్రటరీ మందా.నరసింహారావు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి సిబ్బంది సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి, వడ్లకొండ.ఐలయ్య లింగాల.రమేష్, సంజీవులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురయ్యకు ఘన సన్మానం.!



వరంగల్, డిసెంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) :వరంగల్ నగరంలోని ఉర్సు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున జరిగిన సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ సమావేశంలో ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు (సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్) ఈ కొమురయ్యను ఘనంగా సన్మానించారు.

ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ పూసారం అధ్యక్షతన ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆకుతోట శ్రీనివాస్, కె. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సతీష్, పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్సు సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరైన వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు నూతనంగా కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీని అనుకున్నారు. కమిటీ అకాడమిక్ అడ్వైజర్ గా సీనియర్ ఉపాధ్యాయులైన ఆడేపు రవీందర్, గౌరవ అధ్యక్షులుగా ఎం. భూపాల్ రెడ్డి, అధ్యక్షులుగా పెరుమాండ్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎం బిక్షపతి, కోశాధికారిగా రంగాచారి, ఆర్గనైజర్ గా సిహెచ్. సంపత్, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, సెక్రటరీగా కె.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా హేమంత్, రాజమౌళి, ప్రగతి కుమార్, కళావతి, వెంకట్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన విద్యాసాగర్ రావు



మెట్ పల్లి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గల గురుకుల పాఠశాలను శుక్రవారం భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు సరైన భోజనం అందించాలని సూచించారు విద్యార్థులతో మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని పాఠశాల పరిసరాల ప్రాంగణంలో ఏమైనా సర్పాలు కీటకాలు కనబడినట్లైతే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు సంబంధిత ఉన్నత విద్యాధికారులతో చరవాణిలో మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు మెట్పల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మారు సాయిరెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్.ఓ.ఎఫ్. ఆర్ టైటిల్స్ కల్గి ఉన్న ఆదివాసీ గిరిజన రైతులకు పంట రుణాలు అందజేయాలి

**ఐటీడీఏ పిఓ కు తుడుందెబ్బ వినతిపత్రం అందజేత.**



కొత్తగూడ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి ):మండల కేంద్రం లో ఐటీడీఏ పి. ఓ నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ,గంగారం మండలాల్లోని ఆదివాసీ గిరిజన రైతులకు ఉండబడిన ఆర్.ఓ.ఎఫ్.ఆర్ టైటిల్స్ కు బ్యాంక్ ద్వారా వ్యవసాయ పంట రుణాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతమైన ఈ రెండు మండలాల్లో ఆదివాసీ గిరజనులకు పట్టా భూములు లేనందున పంట రుణాలు తీసుకోలేక పోతున్నారని అందువల్ల పంట రుణాలు లేక రైతులు వడ్డీ వ్యాపారుల పై ఆధార పడి నష్ట పోతున్నారని మహబూబాబాద్ జిల్లాలో ఈ రెండు మండలాల్లో ని ఉండబడిన ఇండియన్ బ్యాంక్ రైతులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కు రుణాలు ఇవ్వడానికి సుముఖం చూపక పోవడం తో ఈ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని తక్షణమే ఈ మండలాల్లో ని రైతులు ప్రజల సౌకర్యార్థం కొత్తగా ఎస్ బి ఐ ,గ్రామీణ వికాస బ్యాంక్,పి ఎన్ బి ,కెనరా బ్యాంక్ లాంటి బ్రాంచి లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇందుకు పి ఓ ఎస్పీ నందిస్తూ ప్రాసెస్ మొదలు చేపిస్తామని ఎందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి,మండల నాయకులు ఈక విజయ్ కుమార్,సిద్దబోయిన లక్ష్మి నారాయణ లు పాల్గొన్నారు.

# టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి) టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సెరికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. టస్సార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలుపై నివేదిక అందించాలని ఆదేశించారు.టస్సార్ పట్టుకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ అనుకున్న మేరకు మార్కెటింగ్ జరగడం లేదని అన్నారు. మార్కెటింగ్ పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టస్సార్ చేనేత వస్త్ర కార్మికులకు ఇచ్చే రాయితీలను అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.టస్సార్ పట్టు కాయలు ఎండబెట్టుటకు కావాల్సిన ఫ్లాట్ ఫారాల నిర్మాణానికి కావలసిన పాలనా పరమైన అనుమతులకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక మహిళా బృందాలకు టస్సార్ పట్టు దారం తీయుటలో అవసరమైన మెళకువలు కొరకు శిక్షణా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలకు దారం తీయడానికి కావల్సిన అధునాతన మిషన్లను అందించి ఆర్ధికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనసూయ, హార్టికల్చర్ అధికారి సునీల్, సూపరిండెంట్ రాజు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



కోదాడ టౌన్ డిసెంబర్ 20(వుదయం) నల్లగొండ లో డిసెంబర్ 28,29,30 తేదీ ల్లో జరిగే టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ సూర్యా పేట జిల్లా అధ్యక్షులు సోమయ్య,ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ లుఅన్నారు. శుక్రవారం కోదాడ లో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర మహా సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహా సభల్లో విద్యారంగ సమస్యలపై చర్చలు నిర్వహించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షు లు పి శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శులు నాగేశ్వరావు, పాండు రంగా చారి, కొప్పుల జ్యోతి డిస్టిక్ ఆడిట్ కమిటీ సభ్యుడు టీఏ జనార్దన్ సీనియర్ నాయకులు ఆర్ ధన మూర్తి కేఏ మంగా , డివిజన్ లోని అన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవ వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు గోదాదేవి పాస్టర్ ను వివరిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి తో పాటు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మెదక్, ( 2024 డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక దివ్యాంగ వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, దివ్యాంగులకు ఏలాంటి అనారోగ్య సమస్యలైన పరిష్కరించాలని, అనారోగ్యంలో ఉన్నవారికి అన్ని రకాల ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా ఆస్పత్రిలో దివ్యాంగులకు సరైన వైద్యం అందుబాటులో లేనియెడల చికిత్స నిమిత్తం హైదరాబాదు లాంటి నగరాలకు కూడా పంపిస్తామన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల రెండో మంగళవారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కోదాడ టౌన్ డిసెంబర్ 20(వుదయం) కోదాడ పట్టణంలోని బస్టాండ్ బాలురు ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒకటేనని మత విద్వేషాలు విడనాడి తోటి వారితో సోదర భావంతో మెలుగుతూ క్రీస్తు మార్గంలో పయనించి తోటి వారికి తోడ్పాటు అందించడమే క్రీస్తు బోధనల సారాంశం అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాంధీ,
పూర్ణ, వెంకటనారాయణ, లక్ష్మణ్, నాగరాజు, మైముద్, నజీర్,నరేష్, వీరబాబు, రామకృష్ణ, రహీం, శ్రీహరి, పవన్, భాస్కర్, సైదులు, నాగేంద్రబాబు రామకృష్ణ నాయకులు పందితిరపయ్య శ్రీకాంత్, రహీం, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...




కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ సమీపంలో గల రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘంలో హైదరాబాదు లోని మెడివిజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ సీనియర్ పాత్రికేయులు బలిజ రాజారెడ్డి కాంగ్రెస్ నాయకులు బద్ది మురళిలు ప్రారంభించారు ఈ శిబిరంలో ఉద్యోగుల తో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ వైద్య పరీక్షల్లో సుమారు 75 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు ఆపరేషన్ అవసరం ఉన్న వారికి హైదరాబాదుకు తమ సొంత ఖర్చులతో తీసుకెళ్లనున్నట్లు మేడి విజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ నిర్వాహకులు తెలిపారు ఈ వైద్య పరీక్షలను డాక్టర్ శర్మ డాక్టర్ బీప్ సింగ్ డాక్టర్ శ్రీనివాసులు చేశారు ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రుద్ర సుధాకర్ ఉయ్యాల నర్సయ్య ప్రకాష్ భూమయ్య రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# రిజిస్ట్రేషన్ చేయించింది మంత్రే ఎంక్వయిరీ చేయించింది మంత్రే



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి) పలిమెల శివారులోని భూముల సిమెంట్ ఫ్యాక్టరీకి రిజిస్ట్రేషన్ చేయించింది మంత్రే అధికారులతో ఎంక్వయిరీ చేయించింది రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అని బిజెపి పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి ఆరోపించారు శుక్రవారం పలిమెల మండలంలో బాధిత రైతులను కలిసి భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మంథని నియోజకవర్గం లోని పలిమెల మండలంలో గత 50 సంవత్సరాలుగా అనేక మంది రైతులు వారికి సంబంధించిన భూములకు పట్టాలు లేక రైతుబంధు రాక సంవత్సరానికి మూడు కోట్ల రూపాయలు నష్టపోయరాని వాపోయారు వారి సొంత కష్టంతో బతుకుతున్న రైతులకు 2007 సంవత్సరం అప్పటి మంత్రి శ్రీధర్ బాబు పట్టాలు ఇప్పించవలసిన మంత్రి తరతరాలుగా భూమి మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తూ బ్రతుకుతున్న రైతులను అప్పటి కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ బాబు అనుచరులు రైతులకు తెలియకుండా కొంతమంది అధికారులను పట్టుకొని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అని ఆరోపించారు విషయం తెలుసుకున్న రైతులు మంత్రి శ్రీధర్ బాబు దగ్గరికి వెళ్ళగా అక్కడ ఒక జాయింట్ కలెక్టర్ ను నియమించి వాళ్ళకి న్యాయం చేస్తామని మాట ఇచ్చారు కానీ 2009 నుండి 2014 వరకు కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో ఉన్నంతసేపు ఈ సమస్యకి పరిష్కారం చూపలేదు అని తెలిపారు. తర్వాత 2014 నుండి 2023 వరకు టిఆర్ఎస్ ప్రభుత్వం లోని ఎమ్మెల్యే పుట్ట మధు కూడా ఇక్కడి రైతులకు ఎలాంటి న్యాయం చేయలేదు. ఇక్కడ శ్రీధర్ బాబు కుటుంబం గత 40 సంవత్సరాలుగా అనేక పదవులు అనుభవిస్తూ ఇక్కడి ప్రజలు ఓటు వేస్తేనే గెలిచి ఇక్కడ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ఆరోపించారు. ఓట్ల సమయం దగ్గరికి వచ్చినప్పుడు వారి మాయమాటలతో అన్నీ చేస్తామని మాట ఇచ్చి ఓట్లు అయిపోగానే పదవులు అనుభవిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ బాబు అనుచరులు పలిమెల మండలంలో సిమెంట్ ఫ్యాక్టరీ వస్తుందని అమాయకులైన రైతులకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసుకొని అదే భూమిని 102 ఎకరాలు సిమెంట్ కంపిని వద్ద భారీగా ముడుపులు తీసుకొని సిమెంట్ ఫ్యాక్టరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అన్నారు.
ఇదంతా ఇక్కడి మంత్రి శ్రీధర్ బాబుకు తెలియకుండానే జరిగిందా అని ప్రశ్నించారు. శ్రీధర్ బాబు తమ అనుచరులు ఆర్థిక లబ్ధి కోసం వారి అనుచరులను ప్రోత్సహించి ఇక్కడి అమాయక రైతులకు అన్యాయం చేశారు అని ఆరోపించారు తరతరాలుగా వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న రైతులను ఏ విధంగా ఆదుకుంటారని ఇక్కడ ఎమ్మార్వో సిమెంట్ ఫ్యాక్టరీ పేరు మీద ఎలా పట్ట చేస్తారని మండిపడ్డారు. ఇక్కడ రిజిస్ట్రేషన్ చేయించింది శ్రీధర్ బాబునే మళ్లీ ఎంక్వయిరీ పేరు మీద అధికారులను పంపి హడావిడి సృష్టించేది శ్రీధర్ బాబేనని దీనివల్ల నిజమైన రైతులకు న్యాయం జరిగేది ఎలా అని ఆరోపిస్తూ రైతులకు మద్దతుగా నిలిచామన్నారు. తక్షణమే కాంగ్రెస్ అధికారంలో మంత్రి పదవిలో ఉన్నందుకు ప్రజలకు న్యాయం చేయాలని లేనియెడల రైతుల పక్షాన రానున్న రోజుల్లో బిజెపి తరఫున ఎలాంటి చర్యల కైనా సిద్ధమని తెలియజేశారు. ఈ సమావేశంలో పలిమేల మండల అధ్యక్షులు కోయాల్కర్ నిరంజన్, కాటారం మండల అధ్యక్షులు బండ మల్లారెడ్డి, మహదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్,మహాముత్తారం మండల అధ్యక్షులు వేడిపల్లి పూర్ణ చందర్,కాటారం మాజీ మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి,యువ నాయకులు చాట్ల అంజి బాబు,రామ్ శెట్టి మనోజ్, బండ శ్రీకాంత్ పాణ్యం బాలరాజు, వంశీ,నరేష్,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కోరుట్ల వెటర్నిటీ కళాశాలలోవెటర్నరీ యూనిట్ లో నియామకాలు



జగిత్యాల డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కోరుట్ల వెటర్నరీ కళాశాలలో ఈ నెల 12 న విజయవాడకు చెందిన భవ్య హెల్త్ సర్వీసెస్ సంస్థ మొబైల్ వెటర్నరీ యూనిట్ల బీహార్ రాష్ట్ర శాఖ డైరెక్టర్ శ్రీ నారాయణ మూర్తి క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు హాజరయిన కోరుట్ల, వరంగల్ వెటర్నరీ కళాశాలల ఇంటర్న్‌షిప్ విద్యార్థుల్లో మొత్తం 26 మంది బీహార్ మరియు చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మొబైల్ వెటర్నరీ యూనిట్‌లలో పనిచేయుటకు వెటర్నరీ డాక్టర్లుగా ఎంపికయినట్లు కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.రాధాక్రిష్ణ వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డా.దాసరి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు కెరీర్ సంబంధిత విషయాల్లో దిశానిర్దేశం చేసారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రొఫెసర్లు డా.దాసరి శ్రీనివాస్, డా.నాగరాజు, ఇతర ప్రొఫెసర్లు, సహవిద్యార్థులు మరియు భోదనేతర సిబ్బంది అభినందించారు.

# రిటైర్డ్ కార్మిక సమస్యలు పరిష్కరిస్తా

**ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

రామకృష్ణాపూర్ /డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమావేశం రైల్వే స్టేషన్ సమీపంలోని సింగరేణి కమ్యూనిటి హాల్ లో యూనియన్ ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సింగరేణి కాలరీసు వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు ఇండ్లు ఇప్పించడానికి యాజమాన్యంతో మాట్లాడతామని అన్నారు. రిటైర్డ్ అయిన కార్మికుల ఎంతో ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు.10 వ వేజ్ బోర్డ్ లో దిగిపోయిన కార్మికులకు పెరిగినా గ్రాట్యుటీ ఇప్పించడానికి క్రుషి చేస్తామనీ అన్నారు.

పెన్షన్లు పెంచాడానికీ,గోల్డేన్ హ్యాండు షేక్ లో దిగిపోయిన కార్మికులకు సిపిఎంఎస్ కార్డు కోరకు దరఖాస్తు చేసుకోడానికి జనవరి 2025 నుండి మార్చి 2025 వరకు ఒక అవకాశం కల్పించబడినదని అన్నారు.ఈ



సమావేశంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ, సుమారు 300 మంది రిటైర్ కార్మికులు పాలుగొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## : ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ ఏటూర్ నాగారం





కొత్తగూడ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి ):కొత్తగూడ రైతు వేదిక కార్యాలయం లో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు గౌరవ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో కొత్తగూడ మరియు గంగారం,గూడూరు,గార్ల,బయ్యారం మండలాల నుండి మొత్తం (48) దరఖాస్తులను.చిత్రా మిశ్ర ఐ.ఏ.ఎస్. ఏటూర్ నాగారం గారికి స్వయంగా గిరిజనులు సమర్పించారు.దుర్గం గ్రామం,కొత్తగూడ మండల్,మహబూబాబాద్ జిల్లా కి చెందిన కల్తి నరేష్ గారు సీసీ రోడ్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.దుర్గారం గ్రామం. కొత్తగూడ మండల్, మహబూబాబాద్ జిల్లా కి చెందినా కల్తి నరేష్ గారు గుండ్రపల్లి గూడెం ప్రైమరీ స్కూల్ రీ ఓపెన్ చేయడానికి పర్మీషణ్ మరియు డ్రెస్ (%ణఱంవ%)కోడ్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.దుర్గారం గ్రామం. కొత్తగూడ మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందిన.వజ్జ సారంగా పాణి తండ్రి పేరు చెంద్రయ్య మరియు ఇతరులు గిరివికాసం నుండి బోర్లు మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.4. దుర్గారం గ్రామం,కొత్తగూడ మండల్.మహబూబాబాద్ జిల్లా కి చెందిన సంప కృష్ణ బాబు గారు గిరివికాసం క్రింద బోర్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.5. ముస్మి గ్రామం, కొత్తగూడ మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందిన గట్టి సారక్క భర్త పేరు పుల్లయ్య గారు మరియు ఇతరులు సెప్టెంబర్ 2024 లో కురిసిన అతి భారి వర్షాల వాళ్ళ ఇండ్లు కులిపియిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.6. మైలారం గ్రామం కొత్తగూడ మండల్, మహబూబాబాద్ జిల్లా కి చెందిన బానోతు యాక స్వామి గారు గిరిజన ఆశ్రమ పాటశాల లో కరాటి శిక్షణ ఇచుట కు మరియు అవకాశం ఇచుట కు దరకాస్తు చేసినారు.7. కొత్తగూడ గ్రామం,కొత్తగూడ మండల్,మహబూబాబాద్ జిల్లా కి చెందినా మూడ్ రమేష్ తండ్రి పేరు వాగ్య నాయక్ గారు గిరిజన ఆశ్రమ పాటశాల లో కంప్యుటర్ ఒపరేటర్ గ అవకాశం కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.8.పోగుల్ల పల్లి గిరిజన రైతులు గిరివికసం స్కీం క్రింద బోర్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.9. కొత్తగూడ మండల మహబూబాబాద్ జిల్లా కి చెందినా సిద్దబోయిన బిక్షమయ్య గారు గిరిజన సంక్షేమ కార్యాలయం లో ని మహబూబాబాద్ జిల్లా లో ని ఆదివాసి ఉపాధ్యాయుల సర్విస్ రెగ్యులర్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.10. ముస్మి గ్రామం.కొత్తగూడ మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందిన బానోత్ దేవేందర్ గారు భుక్య తండ మరియు ముష్మి తండాల కు కలిపి ఒక అంగన్వాడి మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.11. ముస్మి గ్రామం.కొత్తగూడ మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందిన బానోతు దేవేందర్ గారు బోత్తవాని గూడెం ప్రైమరీ స్కూల్ రీ ఓపెన్ చేసి టీచర్ ల ను కేటాయించుట గూర్చి దరకాస్తు చేసినారు.12.పూనెం సందీప్ కొత్తగూడెం మండలం గారు 5వ షెడ్యుల్ ఏజెన్సి ఏరియాలో ప్రభుత్వ పతకాలు ఏజెన్సి చెట్టాలకు లో బడి లబ్ది దారుల ఎంపిక జరుపతకు దరకాస్తు చేసినారు.13. కొత్తగూడ గ్రామం,కొత్తగుడ మండల,మహబూబాబాద్ జిల్లా కి చెందిన జబ్బ వెంకట లక్ష్మి గారు ఈ ఎం ఆర్ ఎస్ ఏకలవ్య పాటశాల లో కంటిజేంట్ వర్కర్ పోస్టు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.14. తిమ్మాపురం గ్రామం,కొత్తగుడ మండల, మహబూబాబాద్ జిల్లా కి చెందిన గట్టి నర్సయ్య గారు మరియు ఇతరులు తిమ్మాపూర్ గ్రామం లో ఆరోగ్య సబ్ సెంటర్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 15. కొత్తపెల్లి గ్రామం, కొత్తగూడ మండల్,మహబూబాబాద్ జిల్లా కి చెందిన.ఎస్.దేవేందర్ గారు మరియు ఇతరులు గ్రామం లో రోడ్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ,గంగారం,గూడూర్,గార్ల,భయ్యారం,మండలాల ఎమ్మార్వో లు ఎంపీడీఓ లు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి



మెదక్, ( 2024 డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : ఈ నెల 25 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన, మెదక్ చర్చ్ సందర్శన, పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దర్శనం సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మెదక్ చర్చి సందర్శన, ఏడుపాయల అమ్మవారి దర్శించుకోనున్నట్లు తెలిపారు. ప్రాంగణంలో ముఖ్యమంత్రివర్యులు అమ్మవారిని దర్శించుకునే ప్రాంతం, పార్కింగ్ ప్రదేశాలు, ఎలి ప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు అందించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలి : జిల్లా ఎస్పీ



మెదక్, ( 2024 డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా సిబ్బందితో నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు.. జిల్లాలో తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో కల గ్రామాలను పోలీస్ అధికారులు సందర్శించాలని ట్రబుల్ మాంగర్స్, తరచుగా తగాదాలకు, నేరాలకు పాల్పడేవారి పై నిఘా ఉంచాలని గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు,గుర్తుతెలియని మృతదేహాల కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉ పయోగించాలి, ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి, సైబర్ నేరాల నియంత్రణ గురించి తెలియచేస్తూ ఎవరయినా సైబర్ నేరానికి గురి అయినట్లు అయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ అయిన 1930 కాల్ చేయాలని అన్నారు. అలాగే సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలోఆయా గ్రామాల పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, మెదక్ డి.ఎస్.పి. ప్రసన్న కుమార్, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సుభాష్ చంద్ర బోస్, జిల్లా సిఐ లు ఎస్. ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి నుండి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసాను అమలు చేస్తాం

## రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): సంక్రాంతి నుండి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసాను అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇందిరా స్వశక్తి మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు లక్ష కోట్ల రూపాయలను ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేస్తామని తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు ఎల్పిజి కనెక్షన్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, రెండు లక్షల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడం జరిగిందని తెలిపారు. సంక్రాంతికి రైతు భరోసా కింద సాగులో ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామని, ధరణి అక్రమాలను రూపుమాపి రైతుల కు న్యాయం చేసేందుకు భూమాతను తీసుకువస్తున్నామని, జనవరి 2 నుండి భూభారతి పేరు పై భూదార్ కార్డులు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తున్నదని చెప్పారు. త్వరలోనే గ్రామాలలో విఆర్వో వ్యవస్థను తీసుకురానున్నామని ఆయన వెల్లడించారు. సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు , రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం, ఐటిపాములలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయల విలువచేసే సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి నెలకు అదనంగా మూడు నుండి నాలుగు వేల రూపాయల ఆదాయం పొందేలా సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకం తెలంగాణలో ఎక్కడా లేదని, తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఇలాంటి పథకాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో కోరడం జరిగిందని, దీనివల్ల మహిళలు కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటారని తెలిపారు. ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, దీనితో నల్గొండ చుట్టుపక్కల సశ్య శ్యామలమవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపల్



మెదక్, ( 2024 డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : 2025 సంవత్సరానికి గాను తెలంగాణ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రామాయంపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ఈనెల 23న నోటిఫికేషన్ విడుదల చేస్తారని తెలిపారు. 06/01/25 నుంచి 28/02/25 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వ నుంచి 10వ తరగతి విద్యార్థులు అర్హులన్నారు. 13/04/25 రోజున పరీక్ష నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేపట్టనున్న కొత్త ఆసుపత్రి బ్లాక్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ప్రభుత్వ ప్రధానాస్పత్రిని సందర్శించి నూతన బ్లాక్ ల నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలన



నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేపట్టనున్న కొత్త ఆసుపత్రి బ్లాక్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధానాస్పత్రిని సందర్శించి నూతన బ్లాక్ ల నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. కాగా ఇటీవలే ప్రభుత్వ మెడికల్ కళాశాల నూతన భవనంలోకి మారగా, గతంలో నిర్వహించిన ఓపి బ్లాక్ ను పూర్తిగా తీసివేసి ఈ రెండింటి స్థానంలో నూతన ఆసుపత్రి భవనం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను ఇదివరకు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తక్షణమే మెడికల్ కళాశాల సామాగ్రిని అంతటిని నూతన భవనానికి తరలించడం, మెడికల్ కళాశాల స్థానంలో నూతన బ్లాక్ ను నిర్మించేందుకు గోడను నిర్మించి పేషంట్లకు ఇబ్బంది కలగకుండా పనులు ప్రారంభించాలని ఆమె చెప్పారు. అలాగే నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.నూతన పనులు త్వరగా ప్రారంభించినట్లయితే నూతన ఆసుపత్రి భవనం సైతం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి. సూపరింటెండెంట్ అరుణకుమారి, టి ఎస్ ఎం ఐ డి సి ఈ ఈ జైపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన



మెదక్, ( 2024 డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : ఈ నెల 22 వ తేదీన కొల్చారం మండలం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ చర్చ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కొల్చారం సాంఘిక సంక్షేమ పాఠశాల లోడైనింగ్ హాల్, డార్మెటరీ, పరిసర ప్రాంతాలను అందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్లు శుక్రవారం పరిశీలించారు. గవర్నర్ పర్యటన రూట్ మ్యాప్ ను ప్రకారం పర్యటన కు సంబంధించిన ఏర్పాట్ల పై అధికారులతో చర్చించారు. గవర్నర్ రాక మొదలుకుని కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కొల్చారం తాసిల్దార్ గఫర్, ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెూంమంత్రి వ్యాఖ్యలపై మీ వైఖరేమిటి?

న్యూఢిల్లీ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై మీ వైఖరేమిటో చెప్పాలని బిజెపి మిత్రపక్షాలైన తెలుగుదేశం, జెడియు పార్టీలను ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సూటిగా ప్రశ్నించారు. గురువారం నాడు ఆ రెండు పార్టీల అధినేతలైన చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్‌లకు ఆయన ఈ మేరకు ఒక లేఖ రాశారు. 'అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్... ఇప్పుడు ఈ మాట ఫ్యాషన్‌గా మారింది. దేవుడి పేరు తలచుకొని ఉంటే స్వర్గలోక ప్రాప్తి లభించేది...' అంటూ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ తీవ్రంగా ఖండించారు. 'పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన ప్రకటన యావద్దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది' అని కేజ్రీవాల్ ఆ లేఖలో తెలియజేశారు. అమిత్ షా వ్యాఖ్యలు రాజ్యాంగ నిర్మాతను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబేద్కర్‌ను కొలంబియా యూనివర్సిటీ 'డాక్టర్ ఆఫ్ లాస్' డిగ్రీతో సత్కరించిందని, ఆయన రచించిన రాజ్యాంగం సమాజంలోని అట్టడుగువర్గాల ప్రజలకు ఇతరులతోపాటు సమానహక్కులు కల్పించింద న్నారు. అటువంటి మహనీయుణ్ణి అగౌరవపరిచేలా మాట్లాడతారా అని బిజెపిని నిలదీశారు. అమిత్ షా వ్యాఖ్యలు లక్షలాది భారతీయుల మనోభావాలను గాయపరిచాయని, తన ప్రకటనకు క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఆయన దానిని సమర్థించు కోజూడడం దారుణమని అన్నారు. అమిత్ షాను ప్రధాని మోడీ బాహాటంగా సమర్థించడం పుండు మీద కారం చల్లినట్లుగా ఉందన్నారు. 'అంబేద్కర్‌ను అభిమానించి ప్రేమించే వారు ఇంకెంత మాత్రం బిజెపిని సమర్థించబోరని ప్రజలు భావిస్తున్నారు. బాబాసాహెబ్ ఓ నాయకుడు మాత్రమే కాదు. భారత జాతి ఆత్మ. అంబేద్కర్‌పై బిజెపినేత చేసిన వ్యాఖ్యలపై మీరు తీవ్రంగా స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు' అనిలేఖలో కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# మహిళలు సోలార్ బ్యాటరీల ఏర్పాటు వల్ల ఎలాంటి అదనపు పని చేయాల్సిన అవసరం లేదు

## పైలెట్ పద్ధతిన గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సోలార్ బ్యాటరీలతో రినివబుల్ ఎనర్జీ ఉత్పత్తి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోనే మొదటి సారిగా పైలెట్ పద్ధతిన గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సోలార్ బ్యాటరీలతో రినివబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేసేందుకు నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటి పాముల గ్రామానికి చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో సోలార్ పవర్ బ్యాటరీలు ఏర్పాటు చేయిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఇందిరా మహిళ స్వశక్తి కింద ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువ చేసే సోలార్ బ్యాటరీల ఏర్పాటు కు 50 మందికి, 50 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని, దీనికోసం ప్రత్యేకించి మహిళలు పనిచేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చేసుకుంటూనే నెలకు అదనంగా ఆదాయం పొందవచ్చు. అని అన్నారు. భూమి లేని నిరుపేదలు కుటుంబాలకు తోడుగా ఉండేందుకు నెలకు 3 నుండి 4 వేల రూపాయల ఆదాయం వచ్చే విధంగా స్వబ్యాగ్స్ ల్యాబ్ సహకారంతో సోలార్ బ్యాటరీ ఎనర్జీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్నీ నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాలకు చేదోడు, వాదోడుగా మహిళలు నిలుస్తారని, అంతేకాక ఆర్థికంగా బలపడతారని తెలిపారు. మహిళలు ఈ సోలార్ బ్యాటరీల ఏర్పాటు వల్ల ఎలాంటి అదనపు పని చేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చూసుకుంటూనే ఈ బ్యాటరీ ద్వారా ఆదాయం పొంద పొందవచ్చు అని తెలిపారు. స్వభాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాళీ బ్యాటరీలను ఇంటిదగ్గర ఉంచి వెళ్ళడం జరుగుతుందని ,బ్యాటరీఛార్జింగ్ తో నిండిన తర్వాత వారే వచ్చి తీసుకువెళ్తారని, ఒక యూనిట్ పవర్ ను 16 రూపాయలకు స్వ బ్యాగ్స్ ల్యాబ్ కంపనినే తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పైలెట్ పద్ధతిన ప్రారంభిస్తున్న ఈ ప్రాజక్టు విజయవంతం అయితే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల మహిళలు ముందుకు వచ్చి ఇలాంటివి ఏర్పాటు చేసుకుని అదనపు ఆదాయం పొందడం ద్వారా కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలబడవచ్చని అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభిస్తే భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణలో ఏ జిల్లాలో జరగని విధంగా ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని , ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఐటిపాములలో 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ ఎనర్జీ బ్యాటరీలను ఏర్పాటు చేసుకునేందుకు 50 లక్షల రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ బ్యాటరీలను మహిళలు జాగ్రత్తగా చూసుకుంటే సరిపోతుందని, ఒక బ్యాటరీ కి 2000 లైఫ్ సైకిల్స్ ఉంటాయని, ఒకసారి బ్యాటరీ నిండితే 2000 సార్లు చార్జింగ్ చేసుకోవచ్చని, అందుకు సరిపడా పరికరాలను స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సరఫరా చేస్తారని తెలిపారు. బ్యాటరీ చార్జ్ అయిన తర్వాత కంపెనీ ప్రతినిధులు తీసుకువెళ్లి మళ్లి చార్జింగ్ స్టేషన్ నుండి ఇంటి దగ్గరకు వచ్చి ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని ద్వారా నెలకు 3 నుండి 4000 రూపాయలు ఆదాయాన్ని మహిళలు పొందవచ్చు అని, ఈ ప్రాజెక్టును సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులో సహకరించేందుకుగాను జిల్లా యంత్రాంగం తరపున జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ను, వ్యవసాయ శాఖ జేడిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుధాకర్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నూతన విషయాలలో గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలకు కొత్త విషయాలలో సేవలందించే విషయంపై 2021 లో స్వ బ్యాగ్స్ ల్యాబ్ స్టార్ట్ అప్ కంపెనీని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు సాధికారత కల్పించే విధంగా సోలార్ బ్యాటరీ రినివబుల్ ఎనర్జీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

సత్య సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణ మాట్లాడుతూ సోలార్ ఎనర్జీకి చాలా భవిష్యత్తు ఉందని ,2016లో సోలార్ ఎనర్జీ పై అంతా అవగాహన ఉండేది కాదని, ఇప్పుడు ప్రతి జిల్లాలో 50 వరకు సోలార్ ఎనర్జీ యూనిట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తనిఖీ చేసిన: పుట్ల శ్రీనివాస్



చిట్యాల డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి)బీ రోగిగ్రస్తుల పట్ల వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం నాడు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీలలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించాలని అలాగే ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఉప కేంద్రాల వారిగా అన్ని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఔషధాల నిల్వ, రక్త నమూనాల పరీక్షా కేంద్రం, ప్రసూతి గదులను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవా దృక్పథంతో పనిచేయాలని లేనిచో శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్, వైద్యాధికారి డా.ఉబ్బు నరసింహ, సూపర్వైజర్స్ లక్ష్మి ,ఫార్మసిస్టులు వేణు,వరలక్ష్మి,విజయలక్ష్మి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి

## ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



చిట్యాల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి): రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 13 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రానికి వెళ్తున్న మంత్రి మార్గమధ్యలో చిట్యాల కనకదుర్గ కూడలిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసిన అర్పించి వెళ్ళడం జరిగింది. అనంతరం పార్లమెంట్ లో బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోకల దేవదాసులు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత పై అవమానకర రీతిలో రాజ్యాంగ పదవిలో ఉండి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని హెూం మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేసి క్షమాపణలు చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి యాదయ్య, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు,పందిరి రమేష్, జిట్టా చంద్రకాంత్, ముబీన్, బట్టు ఐలేష్, కట్టగురి మల్లేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు సర్వే బృందాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు సర్వే బృందాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ నెల 31 వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహించడం జరుగుతుందని ,అందువల్ల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారు సర్వే బృందాలకు అందుబాటులో ఉండి వారి ఫోటోతో సహా ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర వివరాలను సమర్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై శుక్రవారం ఆమె జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే నిర్వహించే సమయంలో ఎవరైనా దరఖాస్తుదారు ఇతర ప్రాంతానికి వలస వెళ్లినట్లయితే వాట్సాప్ ద్వారా సమాచారాన్ని తెలియజేసి అందుకు సంబంధించిన రుజువును సర్వే బృందాలు వారి దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. ఈ నెల 31 లోగా సర్వే పూర్తి చేయడం జరుగుతుందని అందువల్ల దరఖాస్తుదారులు సర్వే బృందాలకు సహకరించి వారి పూర్తి వివరాలు, ఫోటోలు ఇవ్వాలన్నారు. సర్వే చేసే పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికార బృందాలు తప్పనిసరిగా దరఖాస్తుదారునీతో ఇంటిముందు నిలబెట్టి ఒక ఫోటో, ఇల్లు రూఫ్ కనిపించే విధంగా మరో ఫోటో, ఇంటి లోపల భాగం ఒక ఫోటోను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సర్వే వివరాలు నమోదు చేసే ఉద్యోగులు తప్పనిసరిగా సర్వేలో అన్ని అంశాలపై అవగాహనతో నింపాలని, తొందరపడి సబ్మిట్ చేయవద్దని,ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే నిర్ధారణ చేసుకున్న తర్వాత అప్లికేషన్లు సమర్పించాలని అన్నారు. దేవరకొండ, మిర్యాలగూడ, చందూరు తదితర డివిజన్లో పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాలు, గ్రామాల సర్వేను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వేకు వచ్చే విషయాన్ని గ్రామాలలో మరోసారి టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. అన్నీ గ్రామాలు, మున్సిపాలిటీలలో మరోసారి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయవద్దని, ముఖ్యంగా అత్యవసరమై అనారోగ్యం పాలైనప్పుడు మాత్రమే ముందస్తు అనుమతితో సెలవు మంజూరు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చందూరు ఆర్డీవో శ్రీదేవి, గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్, తదితరులు ఈ టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి: పోలేపల్లి సత్యనారాయణ



చిట్యాల డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ అన్నారు. ఆయన శుక్రవారంనాడు విలేకరులతో మాట్లాడుతూ 140 కోట్ల జనాభా ఉన్నటువంటి భారతీయులే కాదు ప్రపంచమే ఆశ్చర్యపోయే రాజ్యాంగాన్ని రచించినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ పార్లమెంట్లో అవమానపరుస్తూ మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన మాటలను వెనకకు తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రక్తదానం



చిట్యాల డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి)బీ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రోడ్లు భవనాల,సినిమా ఆటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ప్రతిక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బోడ స్వామి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, గుడిపాటి లక్ష్మీనరసింహ,హరి ప్రసాద్, నాగరాజు,శ్రీను బాకి శివ,విజయ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ఆందోల్, డిసెంబర్ (ఎ.ఎం.ఎస్): ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలను కోరుతూ సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు బతకమ్మ ఆడుతూ గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కరించే వరకు వివిధ రూపాల్లో నిలిచిన తెలుపుతామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి రైతు సంఘం నాయకులు



చిట్యాల డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి)బీ అప్పు పొందిన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహా,సి,పిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహశీల్దార్ విజయ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా కల్పించి, రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి ఆదుకోవాలని కోరారు.పట్టాదారు పాసు బుక్స్ ఉండి బ్యాంకు లో పంట రుణాలు పొందిన రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పీ టీ సీ మెంబర్ పామును గుళ్ళ అచ్చాలు, సిపిఎం మండల నాయకులు నకిరేకంటి రాములు, రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, నాయకులు నాతి వెంకట్రామయ్య, అరూరి శంభయ్య,గునగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను,ఊడుగు సత్తయ్య , లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు



చిట్యాల డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): తమ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లే ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటీయు) నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్రంగా ఖండించారు.

చిట్యాల లో శుక్రవారం నాడు తెల్లవారు జామున నగేష్ తో పాటు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ప్రభుత్వం, ఆటో వర్కర్స్ ను ఆదుకోవడం లో విఫలం అయిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆటో [redacted] నాయకులు బరాల వెంకన్న,హరి,చేగూరి మహేష్, ఎల్లయ్య,జిట్ట మహేష్, ఐతరాజు బిక్షం, నర్సింహా, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

- మోడీ దేశ ప్రజలకు క్షమాపణ కోరాలి
- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి
- సామాజిక ప్రజా సంఘాల నేతల డిమాండ్
- నల్లగొండ జిల్లా కేంద్రంలో దిష్టి బొమ్మ దహనం



నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని అతని పై ఎస్సి, ఎస్టీ, కేసు నమోదు చేయాలని సామాజిక ప్రజాసంఘాల జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి నారి ఐలయ్య పాలడుగు నాగార్జునలు డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండలోని శుభాష్ విగ్రహం వద్ద అమితాషా దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. అమిత్ షా ఖబడ్దార్ అంబేద్కర్ జిందాబాద్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షాను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బండ శ్రీశైలం, నాయకులు పాలడుగు ప్రభావతి, హాశమ్, గంజి మురళి, కృష్ణారెడ్డి, ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, వూట్కూరి నారాయణ రెడ్డి, పోలె సత్యనారాయణ, వూట్కూరి మధుసూదనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత ను అవమాన పరచడం హేయమైన చర్య

## అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

## అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలి



ధర్మపురి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యాఖ్యలు బిజెపి పార్టీ అహంకార వైఖరికి నిదర్శనమని, నిండు సభలో చేసిన వ్యాఖ్యలను తక్షణమే రికార్డుల నుంచి తొలగించి బె షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు అశోద అజయ్ ఉపాధ్యక్షుడు పాల గణేష్, ప్రధాన కార్యదర్శి రాపర్తి సాయికిరణ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం తిరుపతి, గొల్లపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతమ్ , ధర్మపురి యువజన మండల ఉపాధ్య క్షుడు సాయి,యూత్ నాయకులు గణేష్, భరత్ చౌకత్,రామకృష్ణ ప్రశాంత్,నరేష్, గణేష్,నాయకులు చిపిరిశెట్టి రాజేష్,జక్కు.రవీందర్,ఒజ్జల. లక్ష్మణ్,అసెట్టి.శ్రీనివాస్, సుముఖ్, సింహారాజు ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

## మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.



ఖానాపురం డిసెంబర్ 20 వుదయం ప్రతినిది.రాష్ట్ర ప్రజలకు రైతులకు అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రైతులు ఖరీఫ్ సీజన్లో పండించిన వరి ధాన్యంకు మద్దతు ధరకు పాటు క్వింటాకు 500 ల రూపాయల బోనస్ రైతుల ఖాతాలో జమావడం సంతోష్ దాయకమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మండల రైతులకు తెలిపారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి పక్కనే గ్రామంలోని బోనస్ 500 రూపాయలు ఖాతాలో జమ అయిన రైతులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు మాజీ ఎంపీటీసీ మూడు పూలుసింగ్, పులిగిల్ల నాగరాజు, రాగం కొమురయ్య, చెన్నబోయిన లింగయ్య,రాగం మల్లేష్, మచ్చ వెంకన్న, ఎద్దు కుమారస్వామి ఎర్ర స్వామిదాస్, బైరు సునీల్, కట్ల లింగయ్య, అబ్బాడి ఇంద్రారెడ్డి, మూడు వెంకన్న, మూడు మురళి,బానోత్ చంద్రు, కావాటి యాకేష్, ఎద్దు చిన్న మల్లేష్, బొచ్చు రాజన్న, ఎద్దు మహేష్,భూషబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రామాల్లో దుర్వాసన అస్తవ్యస్తంగా ఉన్న మురికి కాలువ...

## ఆ నిధులు ఏం చేస్తున్నారు ?

## గ్రామస్తుల ప్రశ్నగా మారింది...



శంకరపట్నండిసెంబర్ 20 వుదయం ప్రతినిధిశంకరపట్నం మండలంలో కేశవపట్నం, తాడికల్, కొత్తగట్టు, వంకాయ గూడెం, ఆయా గ్రామాల్లో మురికి కాలువ నిర్వహన లేకపోవడం వల్ల మురికి నీరు అస్తవ్యస్తగా ప్రవహిస్తుందని మురికి నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. మా సమస్యలను పట్టించుకునే నాధుడే లేడని స్థానికుల ఆవేదన చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని మురికి కాలువలను శుభ్రం చేయించాలని ఇంటి ముందు మురికి నీరు ఆగి వాసన భరించలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. నిధులు ఏం చేస్తున్నారు? అని ఆ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# పోలీసుల విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు....

## మందు బాబులపై స్పెషల్ ఫోకస్....

## పట్టుబడితే ఊచలు లెక్కబెట్టిస్తూ జరిమానాలు విధిస్తారు.....




శంకరపట్నం డిసెంబర్ 20వుదయం ప్రతినిధి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నాడు పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ట్రైనర్ ఎస్ఐ, సుమన్ రెడ్డి మాట్లాడుతూ మందేసి రోడ్డుపైకి వస్తున్న కొందరు మందుబాబులపై స్పెషల్ ఫోకస్ పెట్టామని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతోందని ఒక్కరి అజాగ్రత్తతో ఎన్నో కుటుంబాలలో విషాదం నింపుతుంది. కొన్నిసార్లు మనం కరెక్ట్ గానే వెళ్తున్నా. ఎదుటి వారి వాహన నిర్లక్ష్యం మన ప్రాణాలను వరిస్తోంది. ఎక్కువ కేసులకు ప్రమాదాలకు మద్యం మత్తే కారణమని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాదారులు పట్టుబడితే వారి చేత ఉచలు లెక్కబెట్టిస్తూ జరిమానాలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 31 తేదీ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. తనిఖీలు వాహనాలు పట్టుబడితే వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ బ్లూ కోర్ట్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, డిసెంబరు20 (వుదయం ప్రతినిధి)జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహిస్తూ దరఖాస్తుదారుల సమాచారాన్ని యాప్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి, కన్నెపల్లి, జనకాపూర్ గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్లో పొరపాటు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వే ప్రక్రియ నిర్వహణలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జజ్జరవెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కామన్ మెను ప్రకారం నకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ



వరంగల్, డిసెంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వర్ధన్నపేట డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.మోహన్ సింగ్ శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, స్టాఫ్ తో మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయ పాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని సమాజ ఆరోగ్య నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు, రికార్డులను రిపోర్టులను చెక్ చేశారు, అన్ని జాతీయ ప్రోగ్రామ్స్ 100% రిచ్ కావాలని పర్ఫామెన్స్ పెంచేటట్టు చేయాలని స్టాఫ్ ను మరియు డాక్టర్ కు చెప్పారు.అనంతరం ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు,చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల వేడి ఆహారం , సాయంత్రం 7 నుండి ఉదయం 8 గంటల వరకు పిల్లలు మరియు వృద్ధులు బయటికి వెళ్లకూడదని చలి బాగా ఉందని, ఒకవేళ అత్యవసర పరిస్థితిలో వెళితే షెటర్ కానీ , వెచ్చని బట్టలు వేసుకొని వెళ్లాలని ప్రజలకు హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.హారిక, సూపర్వైజర్ ఎం.భాగ్యలక్ష్మి, ఏ.ఎన్.ఎం.లు మరియు తదితరులు పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్ దంపతుల ఆద్వర్యంలో బాచుపల్లి హిల్ కౌంటీ లోని వారి నివాసంలో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి,
అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక నివాసులు, భక్తులు, కాసాని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

## అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలి



ధర్మపురి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యాఖ్యలు బిజెపి పార్టీ అహంకార వైఖరికి నిదర్శనమని, నిండు సభలో చేసిన వ్యాఖ్యలను తక్షణమే రికార్డుల నుంచి తొలగించి బె షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు అశోద అజయ్ ఉపాధ్యక్షుడు పాల గణేష్, ప్రధాన కార్యదర్శి రాపర్తి సాయికిరణ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం తిరుపతి, గొల్లపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతమ్ , ధర్మపురి యువజన మండల ఉపాధ్య క్షుడు సాయి,యూత్ నాయకులు గణేష్, భరత్ చౌకత్,రామకృష్ణ, ప్రశాంత్,నరేష్, గణేష్,నాయకులు చిపిరిశెట్టి రాజేష్,జక్కు.రవీందర్,ఒజ్జల. లక్ష్మణ్,అసెట్టి.శ్రీనివాస్, సుముఖ్, సింహారాజు ప్రసాద్ పాల్గొన్నారు.

# అమీత్ షా క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదు

**-అమీత్ షా క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదు**
**-అంబేద్కర్ రాజ్యాంగం అంటే ప్రజలకు ఓ ధైర్యం**
**-ప్రజలు ప్రశాంతంగా ఉన్నారంటే రాజ్యాంగ ఫలితమే**
**-అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మోడీ,అమిత్ షా పదవులు అనుభవిస్తున్నారు**
**-రాజ్యాంగం మార్చాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోంది**
**-మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



హైదరాబాద్ డిసెంబర్ 20 (): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి చాలా తేడా ఉందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తెలిపారు. దేవుడిని మొక్కినా రాహుల్ పబ్లిసిటీ చేసుకోరన్నారు. శుక్రవారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. బిజెపి వాళ్లు దేవుడిని మొక్కి పబ్లిసిటీ కోసం వెంపర్లాడుతారని దుయ్యబట్టారు. అంబేద్కర్ రాజ్యాంగం అంటే ప్రజలకు ఓ ధైర్యం అని, ప్రజలు ప్రశాంతంగా ఉన్నారంటే రాజ్యాంగ ఫలితమేనని స్పష్టం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మోడీ అయినా అమిత్ షా అయినా పదవులు అనుభవిస్తున్నారు రాజ్యాంగం మార్చాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ రక్షణకు రాహుల్ పోరాడుతున్నారని జగ్గారెడ్డి కొనియాడారు.అంబేద్కర్ కు రాజ్యాంగ నిర్మాణానికి ప్రోత్సహించింది ఇచ్చింది జవరహర్ లాల్ నెహ్రూ దాన్ని కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నది నెహ్రూ ముని మనవడు రాహుల్ గాంధీరాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేస్తున్నారు దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ కుట్ర చేసి రాహుల్ గాంధీనీ గత సంవత్సారం పార్లమెంట్ లో ఉండకుండా కుట్రలు చేశారన్నారు.ఇప్పుడు కూడా రాహుల్ గాంధీ నీ పార్లమెంట్ కి రాకుండా దాడి చేసి అడ్డుకుంటున్నారన్నారు.అయిన అంబేద్కర్ నీ అవమానించిన అమీత్ షా క్షమాపణ చెప్పే వరకు రాహుల్ గాంధీ పోరాటం ఆపడు రాహుల్ గాంధీ ఏ పిలుపు నిచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం



ల్కతుర్తి డిసెంబర్ 20 (వుద యం ప్రతినిధి): నియోజకవర్గ పరిధిలోని కద్తాల మండలం ఎక్కుయిపల్లి గ్రామంలో నాలుగో రోజు ఎక్వాయ పల్లి లో ఉప్పల ట్రస్ట్ ద్వారా వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు అనిల్ కోడలు భావన డీసీసీబీ జిల్లా డైరెక్టర్ %ఉ జూఖుఎం% చైర్మన్ గంప వెంకటేష్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్ సీనియర్ నాయకులు జోగు వీరన్న గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ మరియు గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంల
ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావన గారు ప్రారంభించి స్వయంగా 333 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయుడం చేసారు. సీనియర్ నాయుకుడు జోగు వీరయ్య మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం సుర్ణావకాశం అలాగే ప్రైవేట్ దవాఖానలో వేలకు వేల రూపాయలు చెల్లించాలి కానీ ఉచితంగా నాణ్యత మైన మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగా గ్రామస్థులు
ఉప్పల వెంకటేష్ గారికి %ఉ% దశరథ్ నాయక్ గారికి. ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యాలు, సత్తయ్య, బిక్షపతి, చంద్రయ్య, సాయిలు, వెంకటరెడ్డి, జంగయ్య, నర్సింహ, వెంకటయ్య, సత్యనరి, శేకర్, జగదీష్, శేకర్, శివ, కృష్ణయ్య, అంజయ్య, వంశీ, శంకర్, శ్రీశైలం, సత్యనరి, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల అభివృద్ధి చేరికకు చిహ్నం లయన్స్క్లబ్స్

**-ప్రగతిశీల అభివృద్ధి చేరికకు చిహ్నం లయన్స్ క్లబ్స్**
**-లయన్స్ 52వ ఐఎస్ఏఎంఈ ఫోరమ్ 2024 సదస్సును ప్రారంబించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**




హైదరాబాద్, డిసెంబర్ 20 ( )బీ గురువారం సాయంత్రం మాదాపూర్‌లోని హెచ్ఐసిసిలో మూడు రోజుల పాటు జరిగే లయన్స్ 52వ %ఘూావీజు% ఫోరమ్ 2024 సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ అని అన్నారు. 15 దేశాలకు పైగా ప్రతినిధులతో హైదరాబాద్‌లో ఈ అంతర్జాతీయ సదస్సును నిర్వహించడం గర్వించదగ్గ విషయం. హైదరాబాద్, తరచుగా ముత్యాల నగరం అని పిలవబడుతుంది," ఇది గొప్ప చరిత్ర మరియు సంస్కృతి యొక్క నగరం మాత్రమే కాదు, ప్రగతిశీల అభివృద్ధి మరియు చేరికకు చిహ్నం అని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.4 మిలియన్ల మంది సభ్యులతో 1917లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రపంచ ఐక్యత మరియు సామూహిక కార్యాచరణ స్ఫూర్తికి ఉదాహరణ అని ఆయన అన్నారు.మన ప్రాచీన గ్రంథాలు "సేవా ధర్మః పరమగహనః, సుఖదుఃఖయోః సమః", అంటే "సేవ యొక్క కర్తవ్యం గాఢమైనది, సంతోషం మరియు దుఃఖం ఒకేలా ఉంటుంది." లయన్స్ ఈ సూత్రాన్ని మూర్తీభవించి, అచంచలమైన నిబద్ధత ద్వారా మానవాళిని ఉద్ధరించడానికి తమ ప్రయత్నాలను అంకితం చేస్తున్నాయని,%ఘూావీజు% ప్రాంతం, భారతదేశం, దక్షిణాసియా మరియు మధ్యప్రాచ్యాన్ని కలిగి ఉంది, 350,000 మంది సభ్యులతో లయన్స్ క్లబ్‌ల యొక్క అతిపెద్ద రీజియన్ . 2,70,000 మంది అంకితభావం కలిగిన పురుషులు మరియు మహిళలు వివిధ కారణాలపై చురుకుగా పోరాడుతూ భారతదేశం అతిపెద్ద సహకారిగా అగ్రస్థానంలో ఉందని గమనించడం హర్షణీయమని గవర్నర్ అన్నారు.సమాజంలో మహిళల పాత్రలను బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన స్త్రీ శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు సాధికారత కల్పించడంపై లయన్స్ ప్రత్యేక దృష్టి సారించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఇది చాణక్యుడి కాలజ్ఞానాన్ని ప్రతిబింబిస్తుంది, "సుఖస్య మూలం ధర్మః. ధర్మస్య మూలం అర్థః. అర్థస్య మూలం రాజ్యం." అంటే "ఆనందం యొక్క మూలం ధర్మంబీ ధర్మానికి మూలం వనరులు మరియు వనరుల మూలం నాయకత్వం." %ఘూావీజు% అంటే భారతదేశం, దక్షిణాసియా మరియు మధ్యప్రాచ్యం. 15 దేశాల నుంచి 1600 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు . 15 ఏళ్ల విరామం తర్వాత హైదరాబాద్‌లో ఈ ఫోరం జరుగుతోంది.

# ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజ్ కుమార్ సస్పెండ్..

**-ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్**
**-ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ చరిత్రలో మొదటి సస్పెండ్..**



ఎల్కతుర్తి డిసెంబర్ 20(వుదయం ప్రతి నిది): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి గోదారి రాజకుమార్ ను రాజకీయ నాయకుల విభేదాలతో పాటుగా గ్రానైట్ ఇసుక భూ విభేదాల్లో తల దూర్చాడని ఆరోపణతో కొంతమంది ఇచ్చినటువంటి కంప్లీట్ సమాచారం మేరకు పూర్తిస్థాయిలో విచారణ చేసి చేసినటువంటి ఆరోపణ నిజం కావడంతో సస్పెండ్ చేసినట్టుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఎల్కతుర్తి స్టేషన్ హౌస్ పరిధిలో మొదటి సస్పెండ్ కావడం విశేషం.

# బసంతపురంలో కొండముచ్చుకు సాంప్రదాయంగా అంత్యక్రియలు చేసిన గ్రామస్తులు



రాజాపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో మరణించిన కొండముచ్చు (కొండెంగ) కు గ్రామస్తులు సాంప్రదాయంగా అంత్యక్రియలు చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కొండముచ్చుకు పాడేకట్టి డప్పు చప్పుళ్లతో కొండముచ్చు మెడలో పూలమాలవేసి, పైన వస్త్రం కప్పి ఊరేగింపుగా స్మశాన వాటిక వద్దకు తీసుకెళ్లి ఖననం చేశారు. సాంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని బసంతపురం గ్రామంలో ప్రజలు నిర్వహించి తమ ప్రేమను చాటుకున్నారు.

# పల్లకి సేవ సందర్భంగా అన్నదానం చేసిన కనకరాజు



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం దూది వెంకటపురం గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవ శుక్రవారం నిర్వహించారు. 16 ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. ఈ కార్యక్రమం సందర్భంగా నక్కిర్త కనకరాజు అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాల్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్కిర్త కనకరాజును పలువురు అభినందించారు.

# రాజపేటలో మృతురాలి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రానికి చెందిన బిర్రు పెద్ద శ్రీను తల్లి బిర్రు లలిత ఇటీవల మరణించగా జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు ?5,000 ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, జన్నె సిద్ధులు, శంకర్, బీరప్ప, ఎక్కల దేవి శ్రీహరి, కుమ్మరి లక్ష్మణ్, కోయ మధు, మార్క శివకుమార్, చింతల కృష్ణ తదితరులున్నారు. జై శ్రీరామ్ ఫౌండేషన్ ఉదారత పట్ల పలువురు అభినందించారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం...



మెట్ పల్లి డిసెంబరు 20 (వుదయం విలేఖరి): మొన్న పార్లమెంట్లో అమిత్ షా అంబేద్కర్ ను అవమానించినందుకు నిరసనగా శుక్రవారం ఇందిరానగర్ మాల సంఘ భవనం వద్ద మాల సంఘం నాయకులు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మాల సంఘం నాయకులు పొట్ట రాజేశ్వర్ సోమిడి రాజయ్య గొరు మంతుల మారుతి పర్స శ్రీనివాస్ ఇంద్రసేన అధ్యక్షులు సోమిడి రఘు గోపు సుధీర్ దిలీప్ దిబ్బ హనుమండ్లు బత్తుల లక్ష్మణ్ కుల సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి

**-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

వెల్దండ 20 డిసెంబర్ క(వుదయం ప్రతినిధి): అనారోగ్యానికి గురైన నిరుపేదల కు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు మండలం:- లోని గాన్ గట్టు తండాకు చెందిన ఆంజనేయులు కూతురు శ్రేయన్సీ అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన



51,000రూపాయల-సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అందించారు.
కార్యక్రమంలో సతీష్,శివ, ఇస్మైల్,యాదగిరి, సాయి, గిద్దు,తదితరులు ఉన్నారు

# దళిత,ఆదివాసీల పట్లా మనువాద,బ్రాహ్మణీయాన్ని బయట పెట్టుకున్నబీజేపీ

**-దళిత,ఆదివాసీల పట్లా మనువాద,బ్రాహ్మణీయాన్ని బయట పెట్టుకున్న బీజేపీ**
**-ప్రజల మనోభావాలను గాయపరిచిన అమిత్ షా కు కేంద్ర మంత్రి గా ఉండే హక్కే లేదు**
**-మల్లేపల్లి ప్రభాకర్ సీపీఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి డిమాండ్**

హైదరాబాద్ డిసెంబర్ 20 ( )బీభారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యా వంతుడు, బడుగు,బలహీన, వర్గాల హక్కుల ఉద్యమ నేతగా ప్రపంచ వ్యాప్తంగా పేరున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను నిండు పార్ల మెంట్ సభలో కించా పర్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు బే శరుతుగా క్షమాపనలు చెప్పి తన పదవికి రజీనామా చెయ్యాలని సీపీఐ( యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ డిమాండ్ చేసింది. దేశంలో మనుధర్మ శాస్త్రం అమలు కోసం పారి తపిస్తున్న %తీం% హిందూ మతోన్మాద సముస్తలు ఇందుకోసమే దేశంలో ఎస్సీ ,ఎస్టీ ,మైనర్టీ,ఆదివాసీ ,గిరిజన,ప్రజలపై యుద్దనే ప్రకటించి వారిపై దాడులు, గార్ వాపస్ "పేరుతో మణిపూర్, మేఘాలయ మిజోరాం హిందూ మతంలో చేరాలని దాడులు చేస్తున్నారుమధ్యబరత దేశం దండకారణ్యం లో ఉన్న అడివి సంపద దోపిడికై అడివిసిలను మావోయిస్టు ల పేర్లతో కాల్చి చంపుతున్నారన్నారు. ఇది అమిత్ షా ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నదని, ప్రజా పాలనను గాలికొదిలి తమ మూల సిద్దాంతం మనుధర్మ పాలనా,ఒకే దేశం,ఒకే చెట్ట%శీ%, సనాతన ధర్మం పేరుతో ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేయటం ,దేశం లోని సంపద వారి చేతుల్లో ఉండే విధంగా వారి చేతిలో ఉంచుకోవడం, మనీ,మాఫీయా,మీడియా,తమ ఆధీనంలో ఉంచుకున్నారని విమర్శించారు. హిట్లర్ నాజీ ఇజనే, ఇక్కడ అమలు చేస్తున్నారురాబోయే రోజుల్లో బీజేపీ ద ా ని అనుబంధ హిందూ మత పాసిజం నుండి దళిత,ఆదివాసీమైనర్టీ,ప్రజలను ఇ ప్రమాదం న ు ం డ ి తపించాలంటే



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు జరిగినా అవమానం ఆయనకు కాదు ఆయన ఏ ప్రజల కోసం మైతే చివరి వరకు వారి హక్కుల కోసం పోరాడాడో వారి మనోభావాలను దెబ్బతీసేలా బీజేపీ,మోడీ,అమిత్ షా లు పని చేస్తున్నారని దుయ్యబట్టారు. తినే పదార్థాలను నుండి,వేసుకునే బట్టల వరకు, చదువుకునే చదువులపై ఆకాంక్షలు వీటన్ని%శీ%టికీ వ్యేతి రేకంగా జీవించే హక్కుల కోసం పీడిత, ప్రజల హిందూ మతోన్మాద పాసిస్ట్ పాలననుండీ నుండి ప్రజలను రక్షించే బాధ్యత విప్లవ సముస్తలకు ఉంది బీజేపీ ని తరిమి కొట్టండి ,దేశాన్ని రక్షించండి నినాదం మీద విప్లవ సముస్తలు అభ్యుదయ,ప్రజాతంత్ర శక్తులు పనిచేయాలని ప్రబాకర్ పిలుపునిచ్చారు.

# బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక



పెద్దవంగర, డిసెంబర్ 2 (వుదయం పదినిమిది): భారతీయ జనతా పార్టీ (బీజేపీ)సంస్థాగత పర్వం లో భాగంగా బూత్ కమిటీ ల నియామకం ప్రక్రియ ప్రారంభం అయింది. శుక్రవారం పెద్దవంగర మండలం లోని గ్రామాలలో స్థానిక 205,206,220,221,222, బూత్ కమిటీల సమావేశం లో మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీమ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈసమావేశంలో బీజేపీ రిటర్నింగ్ అధికారి, సుంకరనేని కోటేశ్వరరావు ముఖ్య అతిధిగా హజరై బూత్ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రజాస్వామ్య బద్ధంగా, పార్టీ రాజ్యాంగానుసారంగా ప్రతీ మూడేళ్లకోసారి సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అని తెలిపారు.ధేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ నిర్మాణం చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తున్న ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఇస్తూ పార్టీలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించే పార్టీ బీజేపీ మాత్రమేనని తెలిపారు.బూత్ కమిటీల నిర్మాణం పకడ్బందీగా పూర్తి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం ఉపయోగపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, బూత్ అధ్యక్షులు దేశెట్టి వెంకటనారాయణ, రాపోల్ అన్వేష్, గజ్జి పవన్, బొట్టు మంచి శ్యామ్, ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ వైకుంఠతనం డంపింగ్ యార్డ్ ల పరిశీలన...

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి): నర్సరీ వైకుంఠధామం డంపింగ్ యార్డ్ ను శుక్రవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సందర్శించారు మేడిపల్లి మండల కేంద్రంలో నర్సరీని వైకుంఠధామం కంపోస్ట్ డంపింగ్ యార్డును జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీ లో పిచ్చి మొక్కలను తొలగించాలని రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలని సూచించారు అలాగే శతాబ్ది సంపద వణాలను చెట్లను పరిశీలించారు వైకుంఠధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నీటి సదుపాయం ఇబ్బంది లేకుండా చూడాలని మూత్రశాలను శుభ్రపరచాలని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని డంపింగ్ యార్డ్ చుట్టూ తిరుగుతూ చెత్త వ్యర్థాలను పడేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వసంత ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అండగా ప్రభుత్వం...

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**



మేట్ పల్లి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి) గురుకుల విద్యార్థులకు అండగా ప్రభుత్వం ఉంటుందని గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తామని మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపూర్ గురుకుల పాఠశాలను మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా తో కలిసి సందర్శించారు పాఠశాలలో సౌకర్యాల గురించి విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ప్రభుత్వం గురుకుల పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని వసతుల కల్పనకు సహకారం అందిస్తానని తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా సేవ దళ్ అధ్యక్షుడు అందే మారుతి కల్లెడ గంగాధర్ గద్దల భారత్ అమ్ముల పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఎండపల్లి మండల క్షేత్ర సహాయక అధ్యక్షులుగా గజ్జెల రాజేష్ నియామకం



ఎండపల్లి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి): ఎండపల్లి మండల నూతన క్షేత్ర సహాయక (ఐఎన్టియూసీ) అనుబంధ సంఘ అధ్యక్షులుగా గొడిసెలపేట గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకులు గజ్జెల రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఉమ్మడి వెల్గటూర్ మండలం నుండి నూతన మండలంగా ఏర్పడ్డ ఎండపల్లి మండల క్షేత్ర సహాయక సంఘం కార్యవర్గాన్ని జిల్లా కోశాధికారి కాసం సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్క పురం,అశోక్ ల అధ్వర్యంలో ఎన్నికల నిర్వహించగా అధ్యక్షులుగా గజ్జెల రాజేష్, ప్రధాన కార్యదర్శిగా దమ్మాల సురేష్, కోశాధికారిగా ఆషాడపు సరిత, ఉపాధ్యక్షులుగా జుంజుపల్లి సురేష్, గౌరవ సలహాదారుగా బొంగని శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు.

# అంగన్వాడీ చిన్నారులకు ప్రభుత్వ ఉచిత దుస్తుల పంపిణి



ధర్మపురి డిసెంబర్ 20(వుదయం విలేకరి): మండలంలోని రాయపట్నం,ఇప్పలప ల్లిలో ప్రజాపాలన ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ ఆదేశాల మేరకు శుక్రవారం అంగన్వాడీ చిన్నారు లకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాందేని.మొగిలిఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమా, అంగన్వాడీ టీచర్స్ రాజాగంగు,సువర్ణ పాఠశాల టీచర్స్ మల్లికార్జున్, విజయలక్ష్మి దొమ్మటి మౌనిక, చిలుక వెంకటేష్, ఘంటసాల వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆటో కార్మికుల ను అరెస్టు చేయడం సరికాదు

**-బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**




నర్సంపేట ఉదయం ప్రతినిధి డిసెంబర్ 20: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపడానికి పిలుపునిస్తే పోలీసులు ఆటో యూనియన్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. అరెస్టుకు గురైన నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీను గౌరవ సలహాదారులు పేడం వెంకటేశ్వర్లు, మాదన్నపేట అడ్డా అధ్యక్షుడు నరసయ్య, కరుణాకర్, సాయి, ప్రేమ్ లను విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ లో ఉన్న వారిని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందని మోసపోయారని మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని రేవంత్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 28 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో కార్మికులకు జీవన భృతి కింద 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి మాట తప్పిందని చనిపోయిన కార్మిక కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రతి ఆటో డ్రైవర్ కు నెలకు 12 వేల రూపాయల జీవనభృతి కల్పించాలని కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే లేబర్ శాఖ నుండి 5 లక్షల ఎక్స్గ్రేషియా గత ప్రభుత్వంలో ఉండేదని కార్మికుని కాంట్రిబ్యూషన్ లేకుండానే ప్రభుత్వమే అట్టి డబ్బు ఇన్సూరెన్స్ కు చెల్లించి డ్రైవర్ కుటుంబానికి అండగా నిలబడ్డదని ఈ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ నుండి కట్టాల్సిన కాంట్రిబ్యూషన్ ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలను పరిశీలన...

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



మెట్ పల్లి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి) మెట్ పెల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు పాఠశాల ఆవరణలో ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేస్తూ గుంతలు గాని పిచ్చి మొక్కలను గాని పూర్తి స్థాయిలో తొలగించాలని ఆదేశించారు మున్సిపాలిటి సిబ్బందిని పాఠశాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోబడును అధికారులకు తెలిపారు అలాగే విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు ఆర్డిఓ శ్రీనివాస్ డిపిఓ రఘువరన్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పలుశుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



డిసెంబర్ 20 భూపాలపల్లి వుదయం ప్రతినిధి: భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్ని ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..

సింగరేణి కమ్యూనిటీ హాల్, సుభాస్ కాలనీ నందు జరిగిన గొర్లవీడు గ్రామ వాస్పిఏసిఎస్ పిఏసిఎస్ డైరెక్టర్ కౌటం లక్ష్మయ్య - వసంత కుమార్తె వివాహ వేడుకల్లో... కొంపల్లి గ్రామ వాస్తవ్యులు పోలు భాగ్య - రవి కుమార్తె చిఎనైనిష వెడ్స్ చిఎలఎసౌ నరేష్ వివాహ వేడుకల్లో... గోరికొత్తపల్లి మండలం, జగ్గయ్యపేట గ్రామ వాస్తవ్యులు ముడుపు అశోక్ రెడ్డి - ఉమాదేవి గార్ల కుమార్తే చిఎ సంజనా రెడ్డి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో... కొడవటంచ్చ గ్రామం, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన భూపాలపల్లి పట్టణ యూత్ నాయకులు,గండ్ర దంపతుల అభిమాని చిఎ రాపాల రాకేష్ వివాహ వేడుకల్లో... నైన్పాక గ్రామ వాస్తవ్యులు శ్రీపతి రఘురాం మమత కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో టేకుమట్ల మండలం, రాఘవాపూర్ గ్రామ వాస్తవ్యులు అక్కల స్వరూప - రాజయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.. వారి వెంట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరిజనవాడ పాఠశాల బదిలీ టీచర్లకు ఘన సన్మానం..



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినిలు కరుణ , మంగ లకు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ , గౌరవ అతిథిగా రాజపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత , తాజా మాజీ మండల్ నోడల్ అధికారి బూరుగు మహేందర్ రెడ్డి , రిటైర్డ్ మండల విద్యాధికారి బల్ల దామోదర్ , రిటైర్డ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి , రామలింగాచారి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్లిన ఇద్దరు టీచర్లను పలువురు శాలువా, జ్ఞాపక, పుష్పగుచ్ఛం, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తో ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్ సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు చెప్పారు.

# సండ్ర ఉపేందర్ కుటుంబానికి పి ఆర్ టి యు సంఘం ఆర్థిక సహాయం



బయ్యారం(వుదయం ప్రతినిధి)డిసెంబర్ 20.

పిఆర్ టియు టిఎస్ సంఘం దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సండ్ర ఉపేందర్ టీచర్ కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్,దంతాలపల్లి మండల శాఖ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్, పి ఆర్ టి యు టి ఎస్ ప్రధాన కార్యదర్శి, గోడిశాల రఘు,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బి.మహేందర్ రెడ్డి,సంఘం బాధ్యులు కీర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం...

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి) ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు శుక్రవారం ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటనను విడుదల చేశారు విద్య ఉపాధి రంగాలను అభివృద్ధి చేయడానికి తమ ప్రజా ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఇప్పటికే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకతను ప్రదర్శిస్తున్నామని తెలిపారు ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్లను రూపొందించామని తెలిపారు విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు ఇప్పటికే మహిళా సంక్షేమానికి మహాలక్ష్మి పథకం ద్వారా కొత్త పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఏడాది ప్రజా ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అర్హులైన వారికి ఉచిత విద్యుత్తు సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ ను అందించడం జరిగిందని గుర్తు చేశారు అంతేకాకుండా గూడులేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళు న్నామన్నారు కచ్చితంగా అర్హులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని పేర్కొన్నారు రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేసి కొత్త చరిత్రను తిరిగి రాసిందని రైతు భరోసా విధివిధానాలను సైతం రూపొందిస్తున్నామని పేర్కొన్నారు వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తామని పేర్కొన్నారు అదేవిధంగా భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం తరఫున ఏడాదికి 12వేల రూపాయలు ప్రభుత్వం అందించనుందన్నారు గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేసి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని కానీ తమ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను సైతం ప్రక్షాళన చేస్తుందని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ఇటీవల ప్రభుత్వం కొత్త మెనూ ప్రకటించిందని గుర్తు చేశారు వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడానికి ఇప్పటికే ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించిందని తెలిపారు గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు అలాంటి పొరపాట్లు తమ ప్రభుత్వం పునరావృతం చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు చిప్ ఆధారితంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వనుందని వచ్చే ఏడాది సంక్రాంతి నుండి రేషన్ కార్డు పైన సన్న రకం బియ్యం కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని అవిశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి పాలనను అందిస్తామని తెలిపారు

# అట్టహాసంగా భారత్ లఘు చిత్రం ప్రారంభం...

**-క్లాప్ కొట్టి ప్రారంభించిన శికారి గోపికృష్ణ...**



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్ లో నూతన లఘు చిత్రం రాజ్ ఫోక్ మ్యూజిక్ ఛానెల్ క్రియేషన్ లో రాజ్ చరణ్ సినీ దర్శకత్వంలో అట్టహాసంగా నిర్వహించారు భారత్ అనే లఘు చిత్రం ప్రారంబానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ హాజరై క్లాప్ కొట్టి ప్రారంభించారు అనంతరం బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు కెమెరా ప్రారంభకులు గుంటుక జ్ఞానేశ్వర్ చిత్ర ప్రారంభోత్సవ శుభ సందర్భంగా సీనియర్ దర్శకులు ముత్యాల నరేష్ లు మాట్లాడుతూ భారత్ సినిమా రాజకీయ నేపథ్యం రాయలసీమ బ్యాక్ గ్రౌండ్ విలువలతో కూడుకున్న మంచి సందేశాత్మక చిత్రమన్నారు ఇట్టి సినిమా ప్రారంబోత్సవ వేడుకలో సినీ నటి నటులు సాంకేతిక నిపుణులు చిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు

# గవర్నమెంట్ ఉద్యోగం పొందిన యువకున్ని సన్మానించిన లింగారావు



వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి, డిసెంబర్ 20: గ్రూప్ ఫోర్త్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కలెక్టరేట్ లోని ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించాడు మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ యువకుడు రాసుల సురేష్. ఈ సందర్భంగా సురేష్ ను సన్మానించి అభినందనలు తెలిపారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, అనంతరం ఆయన మాట్లాడుతూ యువత కష్టపడి చదివి ఇలాంటి విజయాలు పొంది ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించాడు. యువత సరైన మార్గంలో వెళ్లి భవిష్యత్ పై ఒక దిశా నిర్దేశం ఎంచుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ద్వారా ఇలాంటి అనేక ఉద్యోగాలు పొందాలని యువతకు పిలుపునిచ్చారు. యువత పక్కదారి పట్టకుండా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు, మద్యానికి బానిసలు కాకుండా చదువులో రాణించాలాన్నారు. పట్టుదలతో చదివి గ్రూపు ఫోర్త్ లో విజయం సాధించి ఉద్యోగం సంపాదించిన సురేష్ ను స్ఫూర్తిగా తీసుకుని గ్రామంలో యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, సిద్ధులు, కనకయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంజీవ్, మాజీవార్డ్ మెంబర్ ప్రవీణ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత తహసిల్దార్, రామకృష్ణ చారి మరణం జిల్లా రెవెన్యూ శాఖకు తీరని లోటు

**-రెవెన్యూ శాఖలో ఆయన సేవలు మరెవలేనివి,**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): విశ్రాంత తహసిల్దార్, కలెక్టరేట్ రెవిన్యూ భూ సేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చారి మరణం జిల్లా రెవెన్యూ శాఖకు తీరని లోటు అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని మృతిచెందిన రామకృష్ణ చారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, రామకృష్ణ చారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని నిర్మించిన, నిర్మించనున్న ప్రాజెక్టులు, రహదారులు, వివిధ అభివృద్ధి పనులకై సేకరించే భూ సేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చారి మృతి చెందడం రెవెన్యూ శాఖకు తీరని లోటు అని అన్నారు. కొత్తగా వచ్చే రెవెన్యూ ఉద్యోగులకు రామకృష్ణ చారి ఒక మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం ఖాజా మైనుద్దీన్ మాట్లాడుతూ... 2004లో తాహసిల్దారుగా ఉద్యోగ విరమణ పొంది, 2016 జిల్లా ఆవిర్భావం నుండి కలెక్టరేట్ లో భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించారని కొని ఆడారు. రామకృష్ణ చారి మరణం జిల్లా రెవిన్యూ శాఖకు తీరని లోటు అని ఆయన తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ అధికారులు రామకృష్ణా చారి మృతదేహానికి నివాళులు అర్పించారు.

# బీర్పూర్ లో సంచలన-సృష్టించిన దోపిడి కి సంబందించిన కేసులో 6 గురు నిందితులను అరెస్ట్

-5,00,000/-లక్షల విలువగల 10 తులల బంగారం, 10,000/- నగదు,రెండు బొమ్మ తుపాకీలు,6 సెల్ ఫోన్ లు స్వాదినం

-జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్




బీర్పూర్ లో సంచలన- సృష్టించిన దోపిడి కి సంబందించిన కేసులో 6 గురు నిందితులను అరెస్ట్ చేసి వాళ్ళ వద్ద నుండి 5,00,000/-లక్షల విలువగల 10 తులల బంగారం, 10,000/- నగదు,రెండు బొమ్మ తుపాకీలు,6 సెల్ ఫోన్ లు స్వాదినం చ్టేసుకోఉన్నాం అని అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మున్నీసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య , బక్కెనపల్లి అరుణ్ , యశోద శ్రీనివాస్ , సైదు సహదేవ్, రత్నం మాణిక్యం మరియు ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా ఏర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రం తో గుప్తా నిదుల కోసం వెతుకుతూ ఉండేవారు ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడంతో పై వారందరూ కలిసి ఎవరన్నా బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకుని ఒకరోజు తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హొటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న ఒక సేటు కాసం ఈశ్వరయ్య ఇంట్లో తాను, అతని బార్య మాత్రమే ఉంటారు, వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే మనకు డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం వేసుకొని. తేదీ 13.12.2024 రోజున రాత్రి పై అందరూ కలిసి తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హొటల్లో కలుసుకొని. మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు ఒక నెంబర్ లేని వైట్ కలర్ %ఖుఎవం% 125 స్కూటీ, బ్లాక్ కలర్ %ఝుఖుంంఅశీఅ జూతీశీ% బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి 2.30 గం. లకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర జాక్కొని ఉన్నారు. ఉదయం 5.00 గం.లకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించి , ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య, అతని బార్యను కూడా కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి వారిని కట్టేశారు. వారి వొంటి మీద ఉన్న బంగారు ఆబరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని అక్కడి నుండి ఫారెస్ట్ మార్గం ద్వారా పారిపోయి తుమ్మెనలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ సహదేవ్, రత్నం మాణిక్యం లు ఉన్నారు. దర్యాప్తు లో బాగంగా జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశానుసారం , జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యం లో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. పోలీసు విచారణలో కొందరు నిండుతులు దర్మపురి మండలం లోని తుమ్మెనల గుట్ట దగ్గర ఉన్నారని నమ్మకమైన సమాచారం మేరకు ఈ రోజు తేదీ.20.12.2024 ఉదయం 11.00 గం.లకు సహదేవ్ హొటల్ దగ్గర ఆరుగురు నింధితులను అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు అని ఎస్పీ వెల్లడించారు. ఈ నేరం ను ఛేదించి నేరస్తులను పట్టుకునుటలో పాల్గొన్న సి ఐ వై. కృష్ణారెడ్డి, ఎస్ ఐ లు కుమారస్వామి, సదాకర్, శ్రీదర్ రెడ్డి, దత్తాద్రి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్తయ్య, సుమన్, రవి, రమేశ నాయక్, లింగారెడ్డి, శివ, పరమేష్, జలంధర్ మరియు టెక్నికల్ టీమ్ మహేశ్ , మల్లేశ్ లను అభినందించి జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ఐపిఎస్ అభినంధించి నగదు ప్రోత్సాహకం ను అధించినారు.

# నేర సమీక్షా సమావేశం

-సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

-జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్

-ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

-అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి.

-పటిష్టమైన చర్యలు

-ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలి

-జిల్లా ప్రజలకు క్రిస్మస్,సంక్రాంతి శుభాకాంక్షలు జిల్లా ఎస్పి




నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై దళిత సంఘాల మండి పాటు

-అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

-కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



ధర్మపురి,డిసెంబర్ 20(వుదయం విలేఖరి): పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాలు బగ్గుమన్నాయి. శుక్రవారం ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు అనంతరం కేంద్ర హెూంమంత్రి అమీషా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ చేసిన వ్యాఖ్యల ను రికార్డుల నుంచి తొలగించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని దేశవ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ప్రధాని మోదీ హెూంమంత్రి అమిత్ షా లకు పదవులు లభించాయని అది వారికి అంబేద్కర్ పెట్టిన భిక్ష అని అభివర్ణించారు. అమిత్ షా వ్యాఖ్యలు బిజెపి సిద్ధాంతాలకు నిదర్శనమని, బిజెపి పార్టీ మనువాద సిద్ధాంతాలను ప్రోత్సహించడంలో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి పార్టీ తక్షణమే అమిత్ షాను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరపెల్లి రాజమల్లయ్య అరికిళ్ల సతీష్,కట్ట భువనేశ్వర్,తరల్ల కార్తీక్, అనంతుల లక్ష్మణ్,దాసరి పురుషోత్తం,కట్ట లక్ష్మణ్,జిల్లపెల్లి రవి,జంజిరీకని గణేష్,బరిగేలా ప్రశాంత్,బొల్లరవు పోచయ్య,పులిప్రేమిత్,నరేష్,ప్రశాంత్,మల్లేష్,నగేష్,సుదర్శన్,గణేష్, దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి ఎస్ జె యు) కోరుట్ల నియోజకవర్గ కమిటీ ఎన్నిక...

-అధ్యక్షుడిగా జోరిగే శ్రీనివాస్

-ప్రధాన కార్యదర్శిగా తరి రాజశేఖర్



మెట్ పల్లి డిసెంబర్ 20 (వుదయం విలేఖరి): ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న పాత్రికేయుల కోసం మహారాష్ట్ర మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లుగా జర్నలిస్టు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని టీ ఎస్ జే యు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని అన్నారు టి ఎస్ జే యు కోరుట్ల నియోజకవర్గ కమిటీ ఎన్నిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యక్షతన మెట్ పల్లి విఆర్ఎం గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ 10 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని అక్రిడేషన్ల కమిటీలు పునరుద్ధరణ చేసి జర్నలిస్ట్ లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని కోరారు అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్ట్ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల అందరికీ అందేలా చూడాలని తెలిపారు రాబోయే అక్రిడేషన్ కమిటీలలో అన్ని జర్నలిస్టు సంఘాలకు భాగస్వామ్యం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈకార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా ధీకొండ మురళి అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి తరి రాజశేఖర్ ఉపాధ్యక్షులుగా పఠాన్ ఫిరోజ్ ఖాన్ పింజారి శివ కోశాధికారి ఓంకారి శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకిర్ హుస్సేన్ బోడ దివాకర్ సహాయ కార్యదర్శి నరేష్ మీడియా ఇంచార్జ నన్నాపు రవిరాజ్ ఈసీ మెంబెర్లు పండిత్ రాజేందర్ గట్ల శ్రీనివాస్ గణేష్ సయ్యద్ ఫిరోజ్ సభ్యులు గుండవేణి రమేష్ సునీల్ నాగేష్ హరీష్ రవీందర్ సీనియర్ పాత్రికేయులు గాజుల మహేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# వరికొయ్యలు కాల్చడం వల్ల పోషకాలు ఆవిరైపోతాయి

-మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్



దిలావర్పూర్, డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి): వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూమిలో పోషకాలు ఆవిరైపోతాయని మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం దిలావర్పూర్ మండలం కాల్వ తండా గ్రామంలో వరి కోతల తర్వాత అవశేషాలను కాల్చడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు.వరి కొయ్యలు కాల్చడం వల్ల నైట్రోజన్,ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు నశించిపోతాయని,భవిష్యత్తులో పంట పూర్తిగా దెబ్బతింటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులతోనే కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ ను నిలిపిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

-హామీల అమలు చేయలేక కేసులతో వేధింపులు

-ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



ధర్మపురి,డిసెంబర్ 20 (వుదయం విలేఖరి): కక్ష సాధింపు చర్యలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వబ్బం గడుపుతుందని ఆరు గారెంటీలను అమలు చేయలేక కేసులతో ప్రతిపక్ష పార్టీ నేతలను వేధింపులకు గురిచేయడం తప్ప హామీలను అమలు చేయడం లేదని, ప్రభుత్వాన్ని నడిపించలేక అనుభవలేమితో కాంగ్రెస్ ప్రభు త్వం కొట్టుమిట్టాడుతుందని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపిన చరిత్ర అని, ఈ ఫార్ములా రేస్ తో ప్రపంచ దిగ్గజ స్థాయి కంపెనీలు హైదరాబాదులో పెట్టుబడి పెట్టి ఉపాధి రంగానికి ఊతం కల్పించిందని , అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ అభివృద్ధి పరుగులు పెడితే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మింగుడు పడడం లేదని విమర్శించారు.6 గ్యారంటీలను అమలు చేయలేక, ప్రతిపక్ష పార్టీల నేతలను కేసులు నమోదు చేసి కాలం గడుపుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు భయపడి ప్రసక్తే లేదని, ఎన్ని కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా మా నాయకు లు బయటకు వస్తారని ,కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్ కుమార్, ఒడ్నాల మల్లేశం, ఆకుల రాజేష్, చిలువేరి శ్యాంసుందర్, చిలుముల లక్ష్మణ్,ఎస్డీ. యూనిస్, తరాల కార్తీక్,బండారి అశోక్, అయ్యోరి వేణు,వేముల నరేష్, జెట్టి రాజన్న, సీనియర్ నాయకుడు నరసయ్య,నంగి శ్రీనివాస్, సోమిశెట్టి విజయ్,బండారి రంజిత్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వుదయం కథనానికి రాష్ట్రమంత్రి స్పందన తీరాన ఉన్న గిరిజన ప్రజల సమస్యలు

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి):



ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మీడియా సమాజంలో ఓ ప్రత్యేకమైన పాత్ర పోషిస్తుంది. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పత్రికలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సమస్యలు పరిష్కరించబడుతున్నాయి. గత మూడు రోజుల క్రితం వుదయం పత్రికలో ఐటీడీఏ కార్యాలయం లేక గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్న కథనానికి రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని గిరిజన అభివృద్ధి కార్యాలయాన్ని ప్రారంభించడానికి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో అధికారులు కార్యాలయ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు ఇందులో భాగంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మాడ కార్యాలయ భవనంలో ఏ టి డి ఓ కార్యాలయం, జిసిసి కార్యాలయం తోపాటు భూపాలపల్లి ప్రాంతంలోని అభివృద్ధి పనులను సమీక్షించడానికి డిప్యూటీ ఈ ఈ, ఏ ఈ,టిడబ్ల్యూ ఇంజినీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో గిరిజన ప్రాంత ప్రజల సమస్యలకు పరిష్కారం జరగనుంది. ఇదే కాకుండా గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించేలా రాబోయే వారంలో గిరిజన దర్బార్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మహాదేవపూర్ లో ఉన్న మాడా కార్యాలయం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు తరలించగా మహాదేవపూర్,పలిమేల, మహాముత్తారం కాటారం మల్హర్ మండలకు సంబంధించిన గిరిజన ప్రజలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఐటీడీఏ ఎటునాగారం కార్యాలయానికి వెళ్లడానికి అవస్థలు పడ్డామని దశాబ్ద కాలంగా మాడా కార్యాలయం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని మహాదేవపూర్ ఏటీడీఏ కార్యాలయం

ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు గిరిజన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమాన్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవంలో సురభి నవీన్



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో మహసూపర్ మార్కెట్ నూతన ప్రారంబోత్సవానికి హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఇందూరి తిరుమల వాసు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్ ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ బీజేపీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్ల పెల్లి సాగర్ పోతుగంటి శ్రీనివాస్ వివిధ మోర్చాల పదాధికారులు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రమేష్ మృతదేహానికి నివాళు లర్పించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన వైద్యులు రమేష్ శుక్రవారం గుండెపోటుతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు దువ్వాడ కృష్ణారావు పైడిమడుగు గ్రామంలోని మృతుని స్వగృహంలో మృతదేహానికి నివాళులర్పించారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో జువాడి కృష్ణారావు తో పాటు కోరుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దోపిడి కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్...

**–వివరాలు వెల్లడించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన దోపిడి కి సంబందించిన కేసులో 6 నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ వెల్లడించారు ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను ఎస్పీ వెల్లడించారు మున్నీసుల శ్రీనివాస్ చిప్పబత్తుల తులసయ్య బక్కెనపల్లి అరుణ్ యశోద శ్రీనివాస్ సైదు సహదేవ్ రత్నం మాణిక్యం ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా ఏర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రంతో గుప్తా నిదుల కోసం వెతుకుతూ ఉండేవారన్నారు ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడంతో వారందరూ కలిసి ఎవరన్నా బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామని తుమ్మెనాల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు బంగారం ఉన్న ఒక సేటు కాసం ఈశ్వరయ్య అతని బార్య మాత్రమే ఉంటారు వారు ముసలి వాళ్ళని వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే మనకు డబ్బు బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం వేసుకొకున్నారని ఎస్పీ తెలిపారు ఈ నెల 13వ తేదీ రాత్రి అందరూ కలిసి తుమ్మెనాల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకొని మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్ అరుణ్ తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు ఒక నెంబర్ లేని వైట్ కలర్ స్కూటీ బ్లాక్ కలర్ బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి 2.30 గంటలకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర జాక్కొని ఉన్నారు ఉదయం 5 గంటలకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అదిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించినట్లు తెలిపారు ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య అతని బార్యను కూడా కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి వారిని కట్టేశారన్నారు వారి ఒంటి మీద ఉన్న బంగారు ఆబరణాలు ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని అక్కడి నుండి ఫారెస్ట్ మార్గం ద్వారా పారిపోయు తుమ్మెనలకు చేరుకున్నారన్నారు అప్పటికే అక్కడ సహదేవ్ రత్నం మాణిక్యంలు ఉన్నారని వెల్లడించారు జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు పోలీసు విచారణలో కొందరు నిందితులను దర్మపురి మండలం లోని తుమ్మెనాల గుట్ట దగ్గర ఉన్నారని సమాచారం ప్రకారం 20వ తేదీ ఉదయం 11 గంటలకు సహదేవ్ హోటల్ దగ్గర ఆరుగురుని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారన్నారు నేరంను ఛేదించి నేరస్తులను పట్టుకునుటలో పాల్గొన్న సి ఐ వై కృష్ణారెడ్డి ఎస్ఐ లు కుమారస్వామి సదాకర్ శ్రీదర్ రెడ్డి దత్తాద్రి హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ కానిస్టేబుల్స్ గంగాధర్ శ్రీనివాస్ వెంకటేష్ ముత్తయ్య సుమన్ రవి రమేశ్ నాయక్ లింగారెడ్డి శివ పరమేశ్ జలంధర్ టెక్నికల్ టీమ్ లను అభినందించి జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినంధించి నగదు ప్రోత్సాహకాన్ని అందించారు

# కేంద్రమంత్రి అమిత్ షా ను అవమానపరిచే విధంగా వ్యవహరించిన వారిపై చర్యకు డిమాండ్......

**–బీజేవైఎం ఆధ్వర్యంలో రాజపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.......**



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : కేంద్రమంత్రి అమిత్ షా ను అవమానపరిచే విధంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరుపై చర్యకు డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజపేట బీజేవైఎం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రాజపేట మండల బీజేవైఎం పార్టీ ప్రధాన కార్యదర్శి కోయ మధు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం అందజేస్తూ, భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు ఫోటోను అందజేసి విలేకరులకు వివరాలు చెప్పారు. భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోట్నక్ ప్రమోద్ కుమార్, ఇతర కాంగ్రెస్ నాయకులు అమిత్ షా ఫోటో పట్ల వ్యవహరించిన అవమానకర కార్యక్రమం ప్రజాస్వామికమని విమర్శించారు. ఈ సంఘటన పై విచారణ జరిపి సంబంధిత కాంగ్రెస్ నాయకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, భగవాన్ రెడ్డి, బెడిద కృష్ణ, చింతల కృష్ణ, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటి రాజు, బీరయ్య, సిద్ధులు, శంకర్, మార్కశివ తదితరులున్నారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన సురభి నవీన్



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తనిఖీ చేశారు అనంతరం గురుకుల పాఠశాలలో విద్యార్థులను పాఠశాలలో తమకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకులం అంటే ఇంటికి పారిపోయే పరిస్థితి నెలకొంది అన్నారు ప్రస్తుతం మన కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రులే తాళం వేసి పిల్లలందరినీ ఇంటికి తీసుకెళ్లిన వైనం చాలా ఘోరమైన పరిస్థితి గత 60 ఏళ్లుగా అక్కడే పొలాల మధ్య ఉన్న గురుకుల పాఠశాల ఏడాది కాలంలో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకొని ఇంకెందరో అనారోగ్యానికి కారణమైంది ఇంత జరుగుతున్నప్పటికీ పిల్లల చదువుల గురించి అక్కడ సౌకర్యాల గురించి ఉండే వసతుల గురించి పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని ఇప్పటికి ఒక రివ్యూ మీటింగ్ లేదు ఇంకా గట్టిగా చెబితే విద్యా శాఖకు మంత్రి కూడా లేని దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలు అంటూ కిరాయి బంధాలు తీసుకొని పిల్లల భవిష్యత్తుపై ఆధారం లేని అణాలోచనలు చేసి అభివృద్ధి చేశామని చెప్పుకున్నారు ఇప్పటి ప్రభుత్వం ఉన్న పిల్లలను కాపాడుకునే పరిస్థితి లేదు రెండు ప్రభుత్వాలు తెలంగాణ విద్యా విధానాన్ని భ్రష్టు పట్టించాయన్నారు గురుకుల పాఠశాలల్లో హాస్టల్లో ఉండాల్సిన పిల్లలు ఈరోజు హాస్పిటల్ అడ్మిట్ అయి ఉంటే ప్రభుత్వానికి కనీసం చీమకుట్టిన లేని దయనీయ పరిస్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని పూటకోసారి ఢిల్లీ వెళ్లడం మానుకొని గురుకుల పాఠశాల బాట పట్టాలని పిల్లల భవిష్యత్తుపై ఆలోచన చేయాలని కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు బిజెపి కోరుట్ల నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మెట్పల్లి మండల బిజెపి అధ్యక్షులు రాజ్ పాల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి ఇందూరి తిరుమల వాసు కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల పదాధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన సురభి నవీన్



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇటీవల పాముకాటుకు గురై కోరుట్ల పట్టణ కేశవ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి వైద్యులను విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మద్నూర్ మండల అధ్యక్షులు హనుమంత్ యాదవ్ గారి ఆధ్వర్యంలో




(వుదయంప్రతినిది)కేంద్ర మంత్రి అమిత్ శ చేసిన అను చిత వాక్యలను కండిస్తూ క్షమ పనులు అడగాలని దళిత కుటుంబ సభ్యులు అంటున్నారు ఇటి కార్యక్రమం లో జుక్కల్ నియోజకవర్గం అధ్యక్షులు ఇమ్రోజ్ డిస్ట్రిక్ట్ కామారెడ్డి జిల్లా వాయిస్ ప్రసిడెంట్ యోగేశ్ జనరల్ సెక్రెటరీ బాలు షిండే, అబ్బు మండల అధ్యక్షుల గైని
శ్రీనివాస్ చేతన్ పటేల్ బాలు యాదవ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వివిధ గ్రామాల నుండి దళిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# వేలాడుతున్న తీగలు... కర్ర స్తంభమే ఆధారం



బెల్లంపల్లి, డిసెంబరు20 (వుదయం ప్రతినిధి):
తాండూర్ మండలం కాసిపేట చంద్రపల్లి గ్రామాల మధ్య రోడ్డుపైన ఉన్న విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతుండడంతో వ్యవసాయ పనులకు వెళ్లే ట్రాక్టర్, ఆర్వెస్టార్ వాహనాలకు అడ్డంకిగా మారుతున్నాయి. ఏళ్ల క్రితం వేసిన స్తంభాల మధ్య దూరం కారణంగా తీగలు వేలాడుతున్నాయి. ఈ దారి గుండా ప్రయాణించే వాహనాలకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని కర్షకులు భయాందోళన చెందుతున్నారు. కర్రలే స్తంభాలుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఫలితంగా అన్నదాతలు నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమస్యను గతనేలలో వేలాడుతున్న కరెంట్ తీగలు సరిచేయలని వుదయం దినపత్రికలో వార్త ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇరు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైన ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ తీగలను సరిచేయలని ఆయా గ్రామాల రైతులు వాహనదారులు కోరుతున్నారు.

# రామాయంపేట పట్టణ నడిబొడ్డున యథేచ్ఛగా విద్యుత్ చౌర్యం జరుగుతోంది....



మెదక్, ( 2024 డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : బహిరంగంగానే విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం రామాయంపేట విద్యుత్ శాఖ ఏఈ ఆకస్మిక తనిఖీ చేయగా పట్టణ పరిధిలోని దామర చెరువు గ్రామానికి వెళ్లే దారిలో బాలాజీ సీడ్ ఇండస్ట్రీ ఎదురంగా చెట్ల డంప్ నందు విద్యుత్ కోసం డైరెక్ట్ గా స్తంభం పై విద్యుత్తు వైర్లు వేసి కనెక్షన్ ఇచ్చి అక్రమంగా విద్యుత్తును వాడుతున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ తిరుపతిరెడ్డి గుర్తించినట్లు తెలిపారు. ఇట్టి విషయమై ఏ ఈ మాట్లాడుతూ... విద్యుత్ వైర్, లైట్ సీజ్ చేయడం జరిగిందన్నారు. విచారణ చేపట్టి లోడ్ వాడకాన్ని నిర్ధారించి ఫైన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎవరైనా విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే విద్యుత్ శాఖ పరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కేటీఆర్‌పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్న బిఆర్ఎస్ నాయకులు



కుకునూర్ పల్లి డిసెంబర్ 20/వుదయం:
కుక్కునూరు పల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఎంపీటీసీల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ తీవ్రంగా ఖండించారు రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటంబమే లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తుందని వారు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికి గొప్పగా పరిచయం చేసి హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్ గారి పై గౌరవం ఉండాల్సింది పోయి, నేడు ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వం పై చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేక, జవాబు చెప్పే దమ్ము లేకా అక్రమ కేసు పెట్టి ప్రశ్నించే గొంతును నిక్కోలాని చూస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ తెలంగాణ బిడ్డ కేటీఆర్ వెంటే ఉన్నారని , యావత్ తెలంగాణ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. కేటీఆర్ పై పెట్టిన కేసును వెంటనే వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫార్ములా కార్ రేసింగ్ విజయవంతం అయింది నిజం హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ ను అంతర్జాతీయంగా రెట్టింపు చేసింది నిజం అని అన్నారు. ఈ రేసింగ్ ద్వారా హైదారాబాద్ కు 700 కోట్ల ఆదాయం నిజం 2000 కోట్ల పెట్టుబడులు నిజం ఇందులో అవినీతి జరిగలేదన్నది అందరికి తెలుసన్నారు. కావాలని దొంగ కాంగ్రెస్ పార్టీ కెటిఆర్ మీద తప్పుడు కేసు బనాయిస్తున్నదని అన్నారు. ఇలాంటి దొంగ కేసులు కెటిఆర్ గారిని ఏం చేయలేవు అని బీఆర్ఎస్ పార్టీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేవు అన్నారు. ఈ అక్రమ కేసులతో బీఆర్ఎస్ క్యాడర్ మరింత పుంజుకుంటున్నదాని తెలిపారు. తెలంగాణ ప్రజలు మీకు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. లక్షల కోట్ల ఆరోపణలు బీఆర్ఎస్ పార్టీ మీద చేశారు. ప్రజలను ఏమార్చారు. ఎన్నికల్లో గెలిచి ఏడాది దాటింది. లక్షలు, వేలు, వందలు...అసలే ఆరోపణను నిరూపణ కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని అన్నారు. చేసిన ఆరోపణలన్నీ ఉత్తివేనని తేలిపోయిందని ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు.
ఇక ఇప్పుడు తాజాగా రూ.45 కోట్లు ఫార్ములా–ఈ రేసింగ్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిన మొత్తం గురించి ఒక అబద్ధాన్ని తెరమీదకు తెచ్చారని , 2023లో దేశంలో అనేక నగరాలను కాదని హైదరాబాదును ఫార్ములా–ఈ రేస్ కోసం ఎంచుకోవడం మనకు గర్వకారణం అని ఈ రేస్ నిర్వహించిన ప్రముఖ ప్రపంచ నగరాల్లో సరసన హైదరాబాద్‌ను నిలబెట్టింది కేటీఆర్ అని అన్నారు. కానీ కాంగ్రెస్ రాగానే కేవలం కక్ష సాధింపుగా ఈ రేస్‌ను రద్దు చేసిందని ఇప్పుడు కేటీఆర్ మీద అక్రమ కేసులు బనాయించిదని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బ తీసే దుందుడుకు చర్యలు రేవంత్ రెడ్డి పతనానికి దారి తీస్తాయని ,నిజం న్యాయస్థానాల సాక్షిగా తేలుతుందని ప్రజాకోర్టులో నిరంకుశ ప్రభుత్వనికి శిక్ష తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో . మాజీ సర్పంచ్ బచ్చలి మైపాల్ పాల రమేష్ గౌడ్ మామిడి కృష్ణ దినేష్ తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పి, రాజీనామా చేయాలి..



ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు భూమయ్య. (వుదయంప్రతినిది): నియోజకవర్గం అంబేద్కర్ పట్ల అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పి, మంత్రి పదవికి రాజీనామా చేయాలి అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రూసేగాం భూమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నదని వెంటనే అమిత్ షా భారత జాతికి క్షమాపణ చెప్పాలని, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడం కొరకు అందరికీ రాజ్యాంగ ఫలాలు దక్కాలని ఉద్దేశంతోటి అన్ని వర్గాల క్షేమాన్ని కోరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచిస్తే, రాజ్యాంగానికే తూట్లు పొడిచి దంతాన్ని అమలు చేయాలని లక్ష్యంతో పని చేస్తున్న బిజెపి అంబేద్కర్ ను విమర్శించటం అంటే భారత జాతిని విమర్శించటం కించపరచటవే అవుతుందని ఆయన అన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచటం కొరకు అంబేద్కర్ను స్మరించటం కన్నా దేవుణ్ణి మొక్కితే సరిపోతుందనే పద్ధతుల్లో వ్యాఖ్యానించటం అంటే భారత రాజ్యాంగాన్ని, లౌకిక విధానాలను, ప్రజాస్వామ్యాన్ని అంబేద్కర్ ను ఏ దృష్టితో చూస్తున్నారో అర్థమవుతుందని ప్రజల్లో మత విద్వేషాలను రగల్చి వాటి ద్వారా తమ రాజకీయ లబ్ధి పొందాలని ఏకైక లక్ష్యం తప్ప రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్యం పట్ల వారికి విశ్వాసం కూటమి కారణమని. అమిత్ షా వైఖరిని సమర్థిస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడటం పూర్తిగా వ్యతిరేక వైఖరిని తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవ్ బిచ్కుంద మండలం గౌరవ అధ్యక్షులు బాలన్న పలు మండలల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేయాలి

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి డిసెంబరు20 (వుదయం ప్రతినిధి):
ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల అంశంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో సంబంధిత దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 1, 4, 11, 20 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్రావు, మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియ నిర్వహణలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా కేటాయించిన ప్రకారం లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# మానసిక వికలాంగులను చేరదీయాలి.!



హనుమకొండ, డిశంబరు 20(వుదయం జిల్లా ప్రతినిధి) : మానసిక వికలాంగులను చేరదీసి వారిని ఆదరించడం వారి అభ్యున్నతికి తోడ్పాటునందించడం మహోన్నతమైన విషయమని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్యశారద దేవి పేర్కొన్నారు. శుక్రవారం హనుమకొండ పట్టణం బాలసముద్రంలో రామోజీ ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో నిర్మించిన మల్లికాంబ సంస్థ నిర్వహిస్తున్న మల్లికాంబ మనో వికాస కేంద్రంను జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి పూర్వపు ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, పద్మాజ రెడ్డి దంపతులతో కలిసి సందర్శించి మల్లికాంబ మనో వికాస కేంద్రంలో నిర్విహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద దేవి మాట్లాడుతూ మల్లికాంబ సంస్థ మానసిక దివ్యాంగులను ఆదరించి వారికి కావలసిన సదుపాయాలను దాతల సహకారంతో అందించడం అభినందనీయమని తెలిపారు. వారికి భవిష్యత్తులో మరింత సాంకేతికతతో బదిరుల్కైన చిన్నారులకు శిక్షణను అందించాలన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం మంచి అవకాశంగా భావిస్తున్నానన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ తాను 2001 సంవత్సరంలో వరంగల్లు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కాలంలో సంస్థ వ్యవస్థాపకురాలు బండా రామలీల నలుగురు పిల్లలను తీసుకువచ్చి మాకు స్థావరం కావాలని అడగడంతో పరిశీలించి ప్రభుత్వ అనుమతితో స్థలంను కేటాయించడం జరిగిందని అప్పటి నుండి సంస్థ వారు క్రమశిక్షణతో నడుపుతూ నేడు 220 మంది విద్యార్థిని, విద్యార్థులకు సేవలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. నిర్వహణను చూసి అకాల వర్షాలతో కూలిపోయిన భవన స్థానంలో రామోజి ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో భవనం నిర్మించి ఇవ్వడం వారి సేవా దృక్పదానికి నిదర్శనం అని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్య పాండురంగారావు, జె.డి.సాంబశివరావు,
జిల్లా సంక్షేమ అధికారి జయంతి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు కె.పద్మజా ప్రభాకర్‌రెడ్డి, బండా రామలీల, ప్రొఫెసర్ పద్మ, కోవదం కళ్యాణ్, బండా సదానందం, యాదగిరి, హనుమకొండ, వరంగల్ జిల్లా సిడబ్లూసి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

## భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్న భక్తులు



నాగర్ కర్నూల్ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి) బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు వైభవంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. ధనుర్మాసం ప్రారంభమైనప్పటి నుండి గత ఐదు రోజులుగా దేవాలయంలో ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటలకు స్వామి వారికి సుప్రభాత సేవ,తిరుప్పావై సేవా కాలం,గోదా అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమార్చన పుష్పార్చన, మహా మంగళ హారతి వేదమంత్రోచరణలో మధ్య నిర్వహిస్తున్నారు.ప్రత్యేక నైవేద్యాలను ఆరిగింపులు చేస్తున్నారు.అనంతరం విశేషంగా పాల్గొన్న భక్తులందరికీ ప్రతిరోజు పాశుర విశిష్టతను తెలుపుతూ భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని, స్వామి అమ్మవారికి కృపా కటాక్షులకు పాత్రులు కాగలరని కోరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు,ప్రత్యేక నైవేద్యాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్ శుక్ల చక్రపాణి అరవిందు ఆలయ సిబ్బంది బాబయ్య,వెంకటేష్,భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు...

**ఫార్ములా ఈ రేష్ లో అవినీతి జరిగిందని కేటీఆర్ పై నాన్ బెయిలె బుల్ కేసు నమోదు...**
**ప్రజల పక్షన పోరాడుతుంటే కేసులు నమోదు చేస్తారా...**
**భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**
**జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



కోరుట్ల డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగిందని కేటీఆర్ పై నాన్బెలబుల్ కేసులు పెట్టి కేటీఆర్ ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని అన్నారు ప్రపంచ దేశాల్లో ఉన్న ఫార్ములా ఈ రేస్ను తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు తీసుకువచ్చి బ్రాండ్ ఇమేజ్ పెంచారని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఈ స్కాం ఆస్కాం లు అని చెప్పుకుంటూ తెలంగాణ ప్రజలను నమ్మిస్తున్నారని కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు ఫార్ములా ఈ రేస్ విషయంలో అసెంబ్లీలో చర్చ పెట్టమంటే ఎందుకు పెట్టడం లేదు కక్ష సాధింపు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందన్నారు ఓటుకు నోటు విషయంలో జైలుకు వెళ్లిన రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామని గురుకుల విద్యార్థుల సమస్యలు ఫుడ్ పాయిజన్ పాము కాటు రోజుకో సమస్యతో విద్యార్థులు సతమతమవుతుంటే అసెంబ్లీలో చర్చకు ఈ ప్రభుత్వ సిద్ధంగా లేదన్నారు చట్టం న్యాయం ఉన్నది ఈ దుర్మార్గమైన పాలన బంద్ చేసి నీ పేరు చిరస్థాయిలో ఉండేలా పాలన చేయాలని జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ పక్షాన కేటీఆర్ పై పెట్టిన కేసులపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అనంతరం జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు సంవత్సరమైన అమలు చేయకుండా ప్రజల గొంతై ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టారన్నారు కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ విషయంలో కేసు ఫార్ములాకు అర్థం తెరువని రేవంత్ రెడ్డి హంద పరిధిదాన్ని ప్రగతిని పెంచే విధంగా చర్యలు చేపట్టవచ్చని చట్టంలో ఉందన్నారు 55 కోట్ల ఫార్ములా ఈ రేస్ విషయంలో 55 కోట్లు చెల్లిస్తే 700 కోట్లు లాభం జరిగిందని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని లండన్ బెర్లిన్ నగరాల్లో చేపట్టే ఫార్ములా వీరేష్ హైదరాబాద్ లో చేపట్టడం జరిగిందన్నారు అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనంద పొందుతున్నారని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు తెలంగాణ క్యాతిని పెంచిన కేటీఆర్ కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రైతులు నేతను ఆత్మహత్యలు గురుకుల పాఠశాలలో విద్యార్థులు మరణిస్తున్నారు ఇంతమందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రభుత్వం ఎవరిపైన కేసు నమోదు చేయాలని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు అర్బన్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్ నాయకులు పడిగేల గంగారెడ్డి అమీన్ భాయ్ శీలం ప్రవీణ్ ఆయిల్ లేని వెంకటేశ్వరరావు ఓల్లాల గంగాధర్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనంపై వెళుతున్న ప్రయాణికులపై కోతుల బీభత్సం

## అదుపు తప్పి పడిపోయిన ద్విచక్ర వాహనం -మహిళకు తీవ్ర గాయాలు



కొత్తగూడ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి ): ద్విచక్ర వాహనంపై వెళుతున్న ప్రయాణికులపై కోతులు దాడి చేసిన సంఘటన మండల కేంద్రం సమీపం లోని గాదే వాగు అటవీ ప్రాంతం ఆవరణలో చోటుచేసుకుంది.శుక్రవారం ఉదయం ఇల్లందు నుండి కొత్తగూడ మీదుగా నర్సంపేట కు బైక్ పై ప్రయాణం చేస్తున్న వారిపై ముకుమ్మడిగా దాడి చేయగా తప్పించబోయి బైక్ అదుపు తప్పి పడిపోవడం తో ప్రయాణికురాలు మద్దెల నాగమణి తలకు తీవ్ర గాయాలు కావడం తో ఏం.జి ఏం కు తరలించడం జరిగింది,ప్రయాణికులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన మద్దెల నాగమణి గా గుర్తించారు,తలకు గాయం అయి తీవ్ర రక్త స్రావం అయింది.ఏం జి ఏం వైద్యులు పరిశీలించి పరిస్థితి సీరియస్ గా ఉందని చెప్పడం తో హైదరాబాద్ తరలించడం జరిగిందని సమాచారం ఏది ఏమైనా ప్రయాణికులు సరైన మార్గం పాకాల నుండి ఉండడం వల్ల ఈ దారి నుండి రోజు ప్రయాణాలు కొనసాగిస్తుంటారు, ఇదే క్రమం లో కొత్తగూడ కు దగ్గరలో ఉన్న గాదె వాగు వద్ద కోతులు వందల సంఖ్యలో ఉండి ప్రయాణికులపై దాడులు చేస్తున్నాయి,గాయపడిన వారి పూర్తి వివరాలు సమాచారం తెలియాల్సి ఉంది.

# కుటుంబ బాధ్యతలకు భయపడి

**ఇంటికి రాకుండా.. పదేళ్లుగా సౌదీలో**
**ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేననే ఫోబియాతో ముఖం చాటేసిన వ్యక్తి**





జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20( వుదయం ):కుటుంబ బాధ్యతలకు భయపడి, ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేననే మానసిక ఒత్తిడి ఫోబియాతో స్వదేశానికి రాకుండా.. గత పదేళ్లుగా సౌదీ అరేబియాలోని తలదాచుకుంటున్న ఒక గల్ఫ్ కార్మికుడి విషయం వెలుగులోకి వచ్చింది అని ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట కు చెందిన గూడూరి భూమేశ్వర్ పదేళ్ల క్రితం ఏప్రిల్ 2014 లో సౌదీ అరేబియాకు వెళ్ళాడు. ఇండియాకు రావడానికి విముఖత చూపుతున్న భూమేశ్వర్ ను స్వదేశానికి వాపస్ తెప్పించాలని అతని భార్య గూడూరి లత శుక్రవారం హైదరాబాద్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో వినతి పత్రం సమర్పించారు. ఆమె వెంట ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ అడ్వైజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, గ్రామ ప్రముఖుడు తిప్పర్తి పుల్లయ్య చారి ఉన్నారు. భూమేశ్వర్ చాలా ఏండ్లుగా సౌదీ నుంచి ఫోన్ చేయకపోవడం వలన... అసలు బతికి ఉన్నాడో లేదో తెలియని పరిస్థితిలో తానూ, తన ముగ్గురు కూతుళ్లు తీవ్రమైన మానసిక క్షోభ అనుభవించామని భార్య గూడూరి లత ఆవేదన వ్యక్తం చేశారు. సౌదీలో ఉన్న తమ గ్రామస్తులు, తెలిసినవారు ఇటీవల అతన్ని ముహాయిల్ అభా ప్రాంతంలో వెతికి జాడ తెలుసుకున్నారని, ఇండియాకు రావడానికి విముఖత చూపుతున్నాడని ఆమె వాపోయారు. తన ముగ్గురు కూతుళు మౌనిక (ఎంసీఏ మొదటి సంవత్సరం), మానస (బీటెక్ మూడో సంవత్సరం), సహస్ర (ఏడవ తరగతి) చదువుతున్నారని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని తన భర్త గూడూరి భూమేశ్వర్ ను సౌదీ నుంచి ఇండియాకు వాపస్ తెప్పించాలని, తమ పిల్లల చదువుకు సహాయం చేయాలని లత విజ్ఞప్తి చేశారు.

# రెండవ రోజు స్వామీజీ దర్శనం..

(వుదయంప్రతినిది) స్వామీజీని దర్శన్ దర్శించుకుంటున్న భక్తులు.



జుక్కల్ మండలం దోస్ పల్లి వద్ద గల ఉపపీఠం లో రెండవ రోజు జగద్గురు నరేంద్ర చార్య మహారాజ్ భక్తులకు మార్గదర్శనం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉపపీఠానికి వచ్చి ఈ ప్రాంతంలో భక్తులకు మార్గదర్శనం చేస్తారు రెండవ రోజు మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామీజీ దర్శనం చేసుకుని తమ సమస్యలకు విన్నవించారు వాటి పరిష్కారానికి ఆయన మార్గదర్శనం చేశారు...

# కోదాడ సహకార సంఘాన్ని సందర్శించిన నాభార్డు ప్రతినిధులు.



కోదాడ టౌన్ డిసెంబర్ 20(వుదయం) కోదాడ సహకార సంఘాన్ని నాభార్డు ప్రతినిధులు తనిఖీ చేసి సహకార సంఘం అందిస్తున్న సేవలను రైతులకు ఇస్తున్న రుణాలను గోల్డ్ లోన్ లు , స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించి తృప్తి వ్యక్తం చేసినట్లు చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు మూడు శాతం తిరిగి రైతుకి వడ్డీ ఇవ్వటం జరుగుతుందనీ
రైతులకు కమర్షియల్ బ్యాంకుల కన్నా బంగారం పై ఒక శాతం తక్కువ వడ్డీతో రైతుల శ్రేయస్సు కొరకు రుణాలు ఇవ్వడం జరుగుతున్నదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పీఏసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాభార్డు ప్రతినిధులు అనురాగ్ శర్మ, నల్లగొండ జిల్లా సహకార బ్యాంక్ శ్రీనివాస్ , కోదాడ బ్రాంచ్ మేనేజర్ కృష్ణ , ఆడిటర్ రామకృష్ణ వైస్ చైర్మన్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని సామాజిక ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు.శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని భారీ నిరసన చేపట్టారు అమిత్ షా ఖబడ్దార్ అంబేద్కర్ జిందాబాద్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అధ్యక్షతవహించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూరాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ చేతివృత్తి దారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం వి రమణ,కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబుతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అన్నెగంటి వెంకటేష్ టి పి ఎస్ కె రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు లు ప్రసంగించారు వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు
భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారుఅమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారుఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/ బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఎం దశరథ్ బి సుబ్బారావు
సిఐటియు రాష్ట్ర నాయకులు ఎస్ వి రమ వంగూరి రాములు వి ఎస్ రావు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్ బాలు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు పి,ఆశయ ఉడుత రవీందర్, వనం శాంతి కుమార్ జి నరేష్ మల్లేశం ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పని పద్మ ఆర్ ఆంజనేయులు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ఎండి జావేద్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు లెనిన్ గువేరాతదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖలో టీఎన్జీవోల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20( వుదయం ): టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈనాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు పాల్గొని టిఎన్జీవో జగిత్యాల జిల్లా సంఘం యొక్క సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదని పెండింగ్ డీఏలు, నూతన పిఆర్సి, సిపిఎస్ రద్దు వంటి అంశాలపై ప్రభుత్వం తో చర్చించి పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా కోశాధికారి సాహెద్బాబు, ఉపాధ్యక్షులు రవీందర్, టిఎన్జీవిఏ సంఘం నాయకులు పూర్ణచందర్, గణేష్, ఆనంద్, రాజకుమార్, మధుమోహన్, రాజేష్, ఇక్బాల్,, ఆజాం ఖాన్, గంగాధర్, ఖాలీక్, ఖాజా ఫక్రోద్దీన్, మోహన్, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు, రవి ఉద్యోగులు పాల్గొన్నారు.